ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
వ్యాసాలు ఎన్నో ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 163

శనివారం 14-9-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



బారాహోతిలో భారత సేనలు ప్రవేశించాయనే చైనా ఆరోపణ శుద్ధ అభూతకల్పన

పెకింగ్‌కు ఢిల్లీ జవాబు: ఉద్రిక్తత రెచ్చగొట్టడమే ఉద్దేశమని లేఖ

కొలంబో ప్రతిపాదనలను భారత్ బహుశ్రద్ధగా పాటిస్తున్నదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:

గత జూన్-జులైలలో భారత్-చైనా సరిహద్దు మధ్య విభాగంలో భారత భటులు హద్దుదాటి వచ్చినట్లు పెకింగ్ చేసిన ఆరోపణ కేవలం అభూతకల్పన అని ఢిల్లీ త్రోసిపుచ్చింది; మధ్య విభాగంలో యథాస్థితిని కాపాడడంలో కొలంబో మహాసభ రాజ్యాల ప్రతిపాదనలను తు. చ. తప్పకుండా తాము పాటిస్తున్నామని కూడా భారత్ సువిదితం చేసింది.

బారాహోతి ప్రాంతంలోనికి భారత సైనికులు ప్రవేశించి గుడారాలు వేశారని, భారతీయులు నిర్మించారని చైనా చేసిన ఆరోపణ పచ్చిఅబద్ధమని సెప్టెంబరు 4-వ తేదీన పంపిన లేఖలో భారత్ పేర్కొన్నది. ఇటువంటి కథలను కల్పించడంలో చైనా ప్రభుత్వం ఉద్దేశం ఎంతో శాంతియుతంగా వున్న ప్రాంతంలో ఉద్రిక్తతను రెచ్చగొట్టడమేనని కూడా ఢిల్లీ స్పష్టపరిచింది.

ఆగస్టు 29 వ తేదీన చైనా వ్రాసిన లేఖ దానికి భారత్ సమాధానం సకల్పను నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ సభ్యులకు అందజేశారు.

భారత్ సమాధానంలో యిలా వుంది.

1958 లో బారాహోతి ప్రాంతంలోనికి సాయుధులైన గస్తీ సైనికులను పంపడం భారత ప్రభుత్వం మానివేసింది. ఏప్రిల్ మూడవ తేదీ లేఖలో చైనా ప్రభుత్వకూడా తమ పౌరసిబ్బందిని పంపబోమని హామీయిచ్చినందున భారత్‌కూడాబారాహోతి మైదానంలోనికి తమ పౌరసిబ్బందిని పంపకూడదని నిర్ణయించింది. భారత ప్రభుత్వం వారు ఈ నిర్ణయాన్ని తు. చ తప్పకుండా అమలుపరిచారు.

1963 ఏప్రిల్ తొమ్మిది తేదీనుంచి ఆ ప్రాంతంలో భారతీయ సైనికులుకాని, పౌరులు కాని లేరు. ఇందుకు విరుద్ధమైన ఏ ప్రచారం అయినా అబద్ధం, నిరాధారమైనది. తుంటరితనంతో చెయ్యబడినట్టిది.

వర్తకవాణిజ్యాలకోసం భారత్‌కు వచ్చిన ఏడుగురు టిబెటన్‌లను భారతీయులు నిర్బంధించి ప్రశ్నలవర్షం కురిపించారని చైనా ఆరోపించింది. ప్రస్తుతం టిబెట్ భారత్‌మధ్య వర్తక సదుపాయాలులేవని చైనాకు తెలిసి వుండాలి. మరి చైనా పౌరులు వచ్చారూఅంటే వాణిజ్యంకాక వేరేవనిమీద సందర్శించి వుంటారు.

అసలు సంగతిది: ఏడుగురు టిబెటన్‌లు 210 మేకలతోసహా టిబెట్‌లోని టుంజంగ్‌లా గుండా బారాహోతిప్రాంతంలోనికి జూన్ 22 వ తేదీన వచ్చి దక్షిణాభిముఖంగా వెళ్లారు. బారాహోతికి దక్షిణంగా కొన్నికిలోమీటర్లదూరంలో భారత్ కావలికేంద్రంవద్ద వారిని ఆపారు. వర్తక వాణిజ్యాలు జరగడంలేదని అంటే టిబెట్‌కు వెళ్ళిపోవలసిందని వారిని కోరారు. వారావిధంగానే చేశారు.

జులై 24 వ తేదీన ఎనిమిదిమంది టిబెటన్‌లు దక్షిణాభిముఖంగా ప్రయాణించి టాంజంగ్‌లామీదుగా బారాహోతి మైదానంగుండా భారత కావలి కేంద్రానికి వచ్చారు. వారికూడా టిబెట్‌కు వెళ్ళిపోవలసిందని కోరారు. వారావిధంగానే చేశారు.



యు. పి. ముఖ్యమంత్రి: సుచేతాకు అవకాశం

లక్నో, సెప్టెంబరు 13: యు. పి. ముఖ్యమంత్రిగా శ్రీ గుప్తా స్థానే శ్రీమతి సుచేతా కృపలానీ ఎన్నిక కాగలసాధకాశం కన్పిస్తున్నది.

శ్రీమతి కృపలానిని ఈ పదవికి శ్రీ గుప్తాయే సూచిస్తారని, ఆమె శ్రీ గుప్తా వర్గానికి చెందినా, ముఠాలతో సంబంధం లేకుండా వుంటూ వుండటమే ఈ నిర్ణయానికి కారణం అయివుండవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

కమ్యూనిస్టుల విడుదల: అరెస్టు

బొంబాయి, సెప్టెంబర్ 13 బొంబాయి హైకోర్టు తీర్పును అనుసరించి విడుదలచేయబడిన 5 గురు కమ్యూనిస్టులను తిరిగి ప్రభుత్వంచేతరక్షణనిబంధనల క్రింద అరెస్టుచేసింది.

వారిని ఆదిలో నిర్బంధంలోకి తీసుకోవడంలో జరిగిన కొన్ని లోపాలదృష్ట్యా హైకోర్టువారి విడుదలకు ఉత్తర్వుచేసి వున్నది.

ఇప్పుడు తిరిగి వారు—శ్రీ యుతులు బిమ్మిల్లా, బి. ఎం. బిర్తే, ఒ. టి. జయభాచే, సింధ్వా. వి. ఎల్. సంఘే అరెస్టు యబడినారు.

చైనా విమానాలకూల్చివేతకు ఉత్తరువులు

చవన్ వెల్లడి: అంతరిక్ష అతిక్రమణల నిరోధంలో చిక్కులపై వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: భారత అంతరిక్షాన్ని ఉల్లంఘించేమానాలను కూల్చివేయవలసినదిగా ఉత్తరువులు జారీ అయినాయనీ, అయితే యీవిధమైన అతిక్రమణలను ఎల్లప్పుడూ నిరోధించగలమని చెప్పటం కష్టమనీ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్, నేడు రాజ్యసభలో తెలియజేశారు.

మన విమానాలన్ని పటిష్ఠం చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయని శ్రీ ఫరీద్ అన్సారీ ప్రశ్నకు రక్షణమంత్రి జవాబిచ్చారు.

చైనా విమానాల అతిక్రమణలను నిరోధించేటట్లు హామీయివ్వాలని శ్రీ యం. యస్. గురుపాదస్వామి తదితర సభ్యులు కోరారు. గత మే 6 న చైనా విమానం ఒకటి భారత భూభాగంలోకి 60 మైళ్లు ఎట్లా చొచ్చుకొని రాగలిగిందీ తెలువవలసినదిగా వారు నిలదీసి అడిగారు. దీనికి శ్రీ చవన్ సమాధానం యిస్తూ ఆ విమానం, 42 వేల అడుగుల ఎత్తున ఎగురుతూ 60 మైళ్లు చొచ్చుకొని వచ్చి మళ్లీ కొద్దినిముషాల్లోనే వెళ్లిపోయిందని తెలిపారు. మనము ఎప్పుడూ విడవకుండా ఆకాశంలో కొన్ని విమానాలను వుంచితే తప్ప ఆలాంటి అతిక్రమణలను నిరోధించటం కష్టమన్నారు.

గ్రామదాన ప్రాంతాలకు ఋణసహాయం

1 రు. కోటి కేటాయింపు: శ్రీమన్నారాయణ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: దేశంలోని వివిధ ప్రాంతాలలో గ్రామదానంగా లభించిన గ్రామాలకు ఋణాల రూపేణా సహాయం చేసేందుకు రు 1 కోటి ప్రణాళిక సంఘం కేటాయించిందని సంఘం సభ్యుడు శ్రీమన్నారాయణ నేడు ఆచార్యభావే 68 వ జన్మదిన సభలో వెల్లడించారు.

గుజరాత్ శాసనసభా కాంగ్రెసు నాయకుడు

బల్వంతరాయ్ మెహతా ఎన్నికయ్యే అవకాశం

అహ్మదాబాద్, సెప్టెంబరు 12: గుజరాత్ శాసనసభా కాంగ్రెసుపార్టీకి, అఖిలభారత కాంగ్రెసు సంఘం మాజీ కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా ఎన్నిక కావచ్చునని ఇక్కడ కాంగ్రెసు వర్గాలవారు పేర్కొంటున్నారు.

శ్రీ మెహతా శనివారంనాడు న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లి, సోమవారంనాడు ఇక్కడకు తిరిగివస్తారనీ, నూతన నాయకుణ్ణి ఎన్నుకునేందుకు ఆరోజు రాత్రి జరుగనున్న శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశానికి హాజరవుతారనీ నేడు ఇక్కడ తెలిసింది.

రాజీనామా చేసిన డా. జీవరాజ్ మెహతా మంత్రివర్గంలో సీనియర్ సభ్యుడైన శ్రీ హితేంద్ర దేశాయ్ పేరుకూడా నూతన నాయకుని ఎన్నికసందర్భంలో కాంగ్రెసువర్గాలవారు పేర్కొంటున్నారు.

శ్రీ బల్వంతరాయ్ మెహతా ఇటీవల సిలోర్ నియోజకవర్గంనుంచి జరిగిన ఉపఎన్నికలో గుజరాత్ శాసనసభకు ఎన్నికయ్యారు.

లోక్‌సభలో విదేశాంగ విధానంపై చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: సెప్టెంబరు 16 న లోక్‌సభలో విదేశాంగ విధానంపై చర్చ జరుగుతుంది. చర్చను శ్రీ నెహ్రూ ప్రారంభిస్తారు.

శాంటియాగో, సెప్టెంబరు 13: మంత్రిమండలి ఆమోదంలేకుండా కొందరుంది సెనెటర్లు ప్రభుత్వంతరఫున అప్పచేసినందుకుగాను, చిలీప్రభుత్వం రాజీనామాచేసింది.

బ్రిటిష్ విలాస యాత్రికుల విమానానికి ఘోరప్రమాదం

36 మంది ప్రయాణికులు. 4 గురు సిబ్బంది అంతా మరణించిఉండొచ్చని భావన

పెర్పిగ్నాన్, సెప్టెంబరు 12: 36 మంది బ్రిటిష్ విలాస యాత్రికులు, నలుగురు ఫ్రెంచి సిబ్బందితో స్పెయిన్‌లోని కోస్టా బ్రూవాకు వెళ్తున్న వైకింగ్ విమానం తుఫానులో చిక్కుకుని నేటి ఉదయం ఘోరమైన ప్రమాదానికిగురిఅయింది. విమానం పైరినీస్ ప్రాంతంలోని ఒక కొండపై ప్రేలిపోయింది. అంతా మరణించినట్టు రక్షక బృందాలు రేడియో ద్వారా పంపిన తొలివార్తలు తెల్పుతున్నాయి.

ఈ విమానం ఒక ఫ్రెంచి కంపెనీది. బ్రిటిష్‌వారు దీనిని అద్దెకు తీసుకున్నారు. నిన్నరాత్రి వారు గాట్విక్‌నుండి పెర్పిగ్నాన్‌కు బయల్దేరారు. గమ్యస్థానానికి 30 మైళ్ల దూరంలో 5000 అడుగులకు మించిన ఎత్తుకల పీల్‌డిలారోబ్రెట్ కొండపై విమానం కూలిపోయింది.

విమానంలోని వారంతా మరణించిట్టు ప్రమాదస్థలానికి 7½ మైళ్లదూరంలో ఉన్న పెర్నెట్‌లెప్‌బెయిస్ రక్షణ కార్యాయానికి వార్త వచ్చింది.

పర్యవేక్షణ విమానం ఒకటి అంతా మరణించారని వార్త పంపింది. అయితే ఆ కొండమీదికి వెళ్తున్న రక్షకబృందాలవద్దనుండి వార్త రావలసియున్నది. ఈ బృందాలలో సంచారక పోలీసులు, వలంటీర్లు ఉన్నట్లు సమీపంలోని ప్రెడెస్ పట్టణంలోని పోలీసులు తెల్పారు.

పాకిస్తాన్ చైనాతో సైనికసాహచర్యం జరపదని అమెరికా అధ్యక్షుని నమ్మకం

భారత్‌కు సహాయం చెయ్యకపోతే ప్రపంచానికే ముప్పు తప్పదని వివరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 13:

చైనాతో పాకిస్తాన్ సైన్యంకడుతుందనిగాని, ఆ దేశంతో సైనిక సంబంధమైన ఏర్పాట్లలోకి దిగుతుందనిగాని తాను విశ్వసించడంలేదని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నిన్న పత్రికా విలేఖరులతో గోష్ఠిచేస్తూ అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుని గోష్ఠిగా వాషింగ్టన్ పిస్టుపత్రికలో ప్రచురించబడిన వృత్తాంతాన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ శ్రీ కెనెడీ ఈ విషయాన్ని గూర్చి ఇంకా ఇట్లా చెప్పారు:—"ఈ రెండు దేశాలకు ఉభయహితమైనదిగురించి ఇష్టపడు హామీలవిషయమై నేనూ నా ప్రభుత్వమూ గూడా సతమత మైపోతున్నాము. అయితే చైనాదండయాత్ర భీతినుంచి భారతదేశాన్ని రక్షించాలని అమెరికా వాంఛిస్తున్నది. ఆదేశానికితప్రమాదం కారణంవల్ల ఏమిజరిగినా, ఆదేశం విభక్తమైనా, ప్రపంచంలో తులాబల వ్యవహారం అంతా తల్లక్రిందులై పోతుంది. అట్లా అనుకొని భారతదేశానికి అమెరికా ఆయుధసహాయం అధికంగాచేస్తే, పాకిస్తాన్ భారతదేశాల మధ్య తులాబల సంబంధం వ్యత్యస్తం అయిపోతుంది. మరి పాకిస్తాన్ చిన్నదేశం.

"ఇట్లా ఈ వ్యవహారం అత్యంత జటిలమైపోతున్నది. అంతేగాక ఆ రెండుదేశాల మధ్యను విరుదులేని విరోధం ఒకటి సంప్రాప్తమైవుంది. అందువల్ల గూడా ఈ వ్యవహారం మరీ జటిలమై పోతున్నది.

"ఇప్పుడు భారతదేశానికి మనం ఆయుధాలు ఇస్తున్నామని పాకిస్తాన్‌కు మహా కించగావుంది. ఆ విషయాన్నిగూర్చి నానా అర్థాలూ గూడా తీయవచ్చును. ఇప్పుడు మనం పాకిస్తాన్ చైనాతో సైనికంగా వెళ్తం కడుతుందనిగాని, చేతులు కల్పుతుందనిగాని నేను విశ్వసించడంలేదు.

"ఈ వ్యవహారం సమరసస్థితిని సాధించడానికి అమెరికా అతి గట్టిప్రయత్నం చేస్తున్నది. ఇదే ఇప్పుడు అమెరికాకు పెద్దసమస్యయి కూర్చున్నది.

"ఈ ఉభయదేశాలు కలిసి కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోగల్గితే, అప్పుడు ఆరెండుదేశాలమధ్యను సంబంధ బాంధవ్యాలు కొంతవరకు బాగుపడతాయి."

శ్రీ కెనెడీ ఈ సందర్భంలో దక్షిణ వియత్నాం, క్యూబా,—మాస్కోసంధి మొదలైన సమస్యలను గురించికూడా మాట్లాడారు. దక్షిణవియత్నాంలో కమ్యూనిస్టులను అణచడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడితే అమెరికా చాలా సంతోషిస్తుందని ఆయన అన్నారు.

క్యూబాపై అమెరికా దండయాత్రకన్న ప్రమాదభూయిష్ఠమైనది ఇంకోటి వుండదని ఆ దండయాత్ర చేయడం "జాకీ త్రాడు" అంటించడంవంటిది అవుతుందని శ్రీ కెనెడీ ఈ సందర్భంలో హెచ్చరించారు. అటువంటి పనిచేస్తే ఒక్క అమెరికయేగాక, ఒరోసంగూడా దెబ్బతినిపోతుందని అన్నారు.

"అందువల్ల అటువంటి సూచనలను నేను ఎన్నడూ ఆమోదించను" అన్నారు.

మాస్కో ఒప్పందాన్నిగూర్చిన ప్రశ్నలకు ప్రత్యుత్తరంఇస్తూ, అది అపజయానికి చిన్న పునాదివంటిదేయినా, ముఖ్యమైనది అవును అని స్పష్టంచేశారు.

శిశువు అపహరణ: రెండేళ్లు శిక్ష

హైదరాబాదు, సెప్టెంబరు 12: ఒకరి వద్ద వుంటున్న శిశువును అన్యాయంగా అపహరించినందుకుగాను దామోదరన్ అనేవానికి 7 వ సిటీ మేజస్ట్రేటు నిన్న 2 సంవత్సరాలు కఠిన కారాగృహవాసం శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ వారి కథనాన్నిబట్టి ఈ అపహరణ వృత్తాంతం ఈ విధంగావుంది:

"ఫార్డు ఫౌండేషన్ స్కీముక్రింద వచ్చిన శ్రీ లింటన్ అనే అమెరికన్ దేశస్థుడు హైదరాబాదులో వుంటున్నాడు. ఆయన భారతీయజాతికి చెందిన ఒక శిశువును పెంచుకుంటున్నారు. ఆ శిశువు పేరు దేవదాసు. దామోదరన్ అన్న ఈ నేరస్థుడు శ్రీ లింటన్ ఇంటో పనిచేస్తున్నాడు. అదను ఆ శిశువును ఎత్తుకుపోయాడు. కేసుకు చేశారు. తర్వాత ఆ శిశువును ఎత్తుకు పోయిన దామోదరన్‌పై నేరారోపణ చేశారు.

టర్కీ ఒప్పందం

అంకారా, సెప్టెంబరు 12: ఐరోపా సమష్టి సమితిలో టర్కీ "సహ సభ్యత్వాన్ని" సంపాయించుకున్నది. ఆ సమితి తాలూకు 'అరుదర్శాల'తో ఒప్పందం కుదుర్చుకుని, దానిమీద నేడు సంతకాలుచేసింది.

పార్లమెంటు సమావేశం ఒకరోజు పొడిగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: మిగిలిపోయిన పనులను పూర్తిచేసుకోవటానికి పార్లమెంటు సమావేశాన్ని ఒకరోజు పొడిగించవచ్చునని తెలుస్తున్నది. ఇప్పుడు ఉభయ సభలు సెప్టెంబరు 20 తేదీ బదులు సెప్టెంబరు 21 వ తేదీన వాయిదా పడగలవని భావించబడుతున్నది.

సరిహద్దు వివాదం:

మొదట సంఘర్షణకు తలపడింది చైనాయే

అంతర్పార్లమెంటరీ సంఘం కార్యదర్శి బ్లోనే 'తీర్పు'

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 13: 1962 సెప్టెంబరు 9-న చైనా సేలే భారతదేశపుసరిహద్దు అయినకొండకొమ్మనుదాటి, భారతప్రాంతంలోకి వెళ్ళినవని అంతర్ పార్లమెంటరీ సంఘం ప్రధాన కార్యదర్శి ఆండ్రీ డిబ్లోనే తమ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

భారతదేశమే ముందు పెద్ద యెత్తున దాడి ప్రారంభించిందనే చైనా ఆరోపణను ప్రస్తావించి, భారతసేన ఆపని చేసిందా లేదా అనే విషయం ఎట్లావున్నా ఆ పనిని పటిష్ఠంగా చేయటానికి లగిన సామగ్రినీ ఆయుధాలుగానీ వారికి లేవేవి అందకుండా బాగా తెలిసిన విషయమేనని శ్రీ బ్లోనే అన్నారు.

ఈ అంతర్పార్లమెంటరీసంఘం 52—వ మహాసభ నిన్న నిక్కడ ప్రారంభమయింది. కార్యదర్శి బ్లోనే సమర్పించిన నివేదికలో 'దండయాత్ర ఎదురైన భారత్' అనే శీర్షిక క్రింద చైనా భారతదేశాల సంఘర్షణ గురించి సంక్షిప్తంగావుంది.

పాంతాలలోకి సరిహద్దుగస్తీ ... ని 1960 లో ఢిల్లీలో ... శ్రీ నెహ్రూ నిర్ణయించుకొన్నప్పటికీ చైనా ఈ చర్యకు తలపడిందని కూడా బ్లోనే పేర్కొన్నారు. సంఘర్షణ గురించి ఉభయపక్షాల కథనాన్ని ఉటంకించి అటుపైన తమ అభిప్రాయాలను ఆయన వెల్లడించారు.

చైనా గత సంవత్సరంలో సైనిక చర్యసహా సకలోపాయాలద్వారా ఇరుగుపొరుగు దేశాలలో రాజకీయ ప్రాభవాన్ని సంపాయించిందనీ, బయటివారికి అదొక బలిష్ఠమైన దేశమనే భావం ఏర్పడినా, ఆదేశంలో ఆర్థిక చిక్కుల వల్ల పరిస్థితి అంత పదిలంగాలేదని అనుమానించటానికి ఆస్కారం వున్నదనీ ఆయన పేర్కొన్నారు.

ఇతరదేశాలతో వ్యవహారంలో చైనా రాజనీతి విజయవంతమయిందంటూ వివిధ దేశాలతో ఆదేశం చేసుకొన్న సరిహద్దు ఒప్పందాలను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. అయితే ఆ ఒప్పందాలను చేసుకొనడంలో పేర్కొనబడిన సూత్రాలను వేటినీభారత్‌తో ఇటీవలి సంబంధాలలో అది గణించటంలేదని కూడా ఆయన అన్నారు.

ఈ సంఘం మహాసభ ఆ జెండాలో ఇటీవల మాస్కోలో చేసుకోబడిన అణ్వస్త్రపాటవ పరీక్షల పరిమిత నిషేధపు ఒప్పందాన్ని చేర్చాలని పోలాండ్ చేసిన ప్రతిపాదనను భారతదేశం బలపరిచింది. ఇది సంఘం నిర్వాహక మండలి సమావేశంలో జరిగింది,

పాక్-చైనా సైనికసంధి

ఆయూబ్ సూచన

న్యూయార్క్, సెప్టెంబరు 12: "భారతదేశం బాగా పటిష్ఠం అవుతే", పాకిస్తాన్ కమ్యూనిస్టుచైనాతో అప్పనివరిగా సైనికసంధి కుదుర్చుకోవలసి వస్తుందని అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్ అన్నట్లు "వాషింగ్టన్‌పోస్టు" వేదు ఉటంకించింది.

పెకింగ్‌లో తన సంబంధాల విషయంలో పాకిస్తాన్ ఇటీవలి తీసుకునేచర్యలు భారతదేశానికి సైనికసహాయం పరిమితం చెయ్యడానికి అమెరికా ప్రదర్శించే సుముఖత్వంమీద, పాకిస్తానీ వైమానికబలానికి ఎఫ్—104 శబ్దాధిక వేగఫైటర్ విమానాలు అదనంగా సమకూర్చి, తోడ్పడటంమీద ప్రధానంగా ఆధారపడి ఉంటాయని అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఒక ఇంటర్వ్యూలో సూచించారని ఆ పత్రిక తెల్పింది.

సమితిలోని పాకిస్తానీ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించేందుకు పాకిస్తానీ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టోవచ్చే వారంలో అమెరికాకు వెళ్లినప్పుడు సైనిక సహాయం పొందడానికి గల అవకాశాలను ఆయన పరిశీలిస్తారని అధ్యక్షుడు చెప్పారు.

మార్షల్ టిటోకు కెనెడీ ఆహ్వానం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 12: అక్టోబరు 17 వ తేదీన అధికార పర్యటనకు వాషింగ్టన్ రావలసిందిగా అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోను ఆహ్వానించినట్టు యుగోస్లావియా వార్తాసంస్థ టాంజగ్ నేడు ప్రచురించింది.

ఈ పర్యటనవల్ల ఉభయులు ఉభయ దేశాలకు ఆసక్తికల అనేక సమస్యలపై తమ అభిప్రాయాలను పరస్పరం వెల్లడి చేసుకోవచ్చునని టాంజగ్ ప్రచారం చేసింది.

మార్షల్‌టిటో 1960 లో అమెరికాను సందర్శించారు. అప్పుడు శ్రీ ఐసన్‌హోవర్ అమెరికా అధ్యక్షునిగా ఉన్నారు.

నాల్గవ ప్రణాళికలో గ్రామవిద్యుత్ పథకాలు

హైదరాబాద్, సెప్టెంబరు 12: నాల్గవ ప్రణాళికలో చేర్చే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ బోర్డు రు 40 కోట్లు ఖర్చు అయ్యే గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలగూర్చి దర్యాప్తు చేయనున్నారు.

ఎలెక్ట్రిసిటీబోర్డు నిన్న శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతను సమావేశమై వివిధ పథకాల పురోగతిని సమీక్షించారు.

నాల్గవ ప్రణాళికలో పరిశీలన నిమిత్తము గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలను ముందుగానే సిద్ధముచేసి వుంచుకోవలసి అవసరమని శ్రీ నరసింగరావు అన్నారు.

శ్రీ నరసింగరావు ఇలా చెప్పారు: "తృతీయ ప్రణాళిక అంతమయ్యేనాటికి 591 మెగావాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తిని సాధించాలని బోర్డు నిర్ణయించుకున్నది. అనుకోని చిక్కులను లెక్కలోకి తీసుకున్నప్పటికీ కనీసము 500 మెగావాట్లను సాధించగలమనే విశ్వాసముతో వుంది. ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్‌లో 213 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తున్నది. రామగుండం, కొత్తగూడెం, తుంగభద్ర బెల్లూరు ధర్మల్‌కేంద్రము, హైదరాబాద్‌లో వెలుకోల్పే గాస్ టర్బయినులద్వారా అదనముగా 378 మెగావాట్లను వుత్పత్తి చేయవచ్చును.

ప్రపంచబ్యాంకు సహాయంతో ఏర్పాటు అవుతున్న కొత్తగూడెం ధర్మల్‌కేంద్రం 1965 డిసెంబరునాటికి పూర్తి అవుతుంది. అదే విధంగా అభివృద్ధి ఋణనిధిలో ఏర్పాటు అవుతున్న రామగుండం కేంద్రము గూడా 1965 డిసెంబరుకు పూర్తి అవుతుంది. స్విస్ వరపతి లభించిన ఎగువ సేలేరు ప్రాజెక్టు 1966 జనవరికి, బెల్లూరు ధర్మల్‌కేంద్రము 1964 మే నాటికి పూర్తి అవుతాయి. హైదరాబాద్‌లో గాస్ టర్బయినుల ద్వారా విద్యుదుత్పత్తి ఈ సంవత్సరాంతములోగా ప్రారంభమవుతుంది."

విద్యుచ్ఛక్తి దొంగతనములకు సంబంధించి 2 వేలపైచిలుకు కేసులు పట్టుకోబడినవనీ, చిన్నా, పెద్దా అవేది లేకుండా నేరస్థులపై కఠిన చర్య తీసుకోవాలని బోర్డు నిశ్చయించినట్లు శ్రీ నరసింగరావు చెప్పారు.

వీధి దీపాలపై నిషేధాలను తీసివేసినట్లు, కొత్త పథకాలను మంజూరు చేయుటకు పూర్వముపలె 10% ప్రతిఫల సూత్రమును పునరుద్ధరించాలని నిశ్చయించినట్లు తెలియజేశారు.

ఈనెల 16 న విద్యుచ్ఛక్తి సూపరింటెండింగ్ ఇంజినీర్లను సమావేశపరుస్తున్నట్లు ఆ సమావేశములో విద్యుచ్ఛక్తి పథకాల పురోగతి సమీక్ష జరుగుతుందని బోర్డు అధ్యక్షుడు వెల్లడించారు.

తిరుపతిలో గాంధీ టోపీలకు గిరాకీ

హైదరాబాదు, సెప్టెంబరు 12: తిరుపతిలో ఈ మధ్య ప్రారంభించిన ఖాదీ గ్రామోద్యోగ మండలివారి ఖాదీ డిపోలో గాంధీ టోపీల వ్యాపారం అత్యధ్యులంగా కొనసాగుతున్నది.

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించిన తర్వాత చాలామంది టోపీలు పెట్టుకుంటూ వుంటారు. ఆ యాత్రికులలో చాలామంది ఇప్పుడు గాంధీ టోపీలు కొంటున్నారు.

ఇక్కడవున్న ఖాదీ గ్రామోద్యోగ మండలివారి దుకాణం రోజుకు సగటున 300 టోపీల చొప్పున అమ్ముతున్నది. ఇందుకు గాంధీటోపీ చౌక కావడం ఒక కారణంగా శ్రీ లిమ్మారెడ్డి నేడు పేర్కొన్నారు.

రాబడిపన్ను కట్టేవారికే నిర్బంధడిపాజిట్ పథకం!

కేంద్రప్రభుత్వం కొత్తఆలోచన: పన్ను విధింపు పరిమితి తగ్గింపుకు ప్రయత్నం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13:

నిర్బంధపు డిపాజిట్ పథకాన్ని రాబడిపన్ను వచ్చేవారికి మాత్రమే అనువర్తింపజేయాలన్న ఒక ప్రతిపాదనపై ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార సంఘం ప్రస్తుతం ఆలోచన జరుపుతున్నట్లు తెలియవస్తున్నది.

ఈ సందర్భంలో రాబడిపన్ను విధింపుకు అయిన ఆదాయపు పరిమితిగూడా తగ్గించాలని, ఆ పరిమితిని రు. 2400 లకు తీసుకురావాలని, అట్లాచేస్తే, నిర్బంధపు డిపాజిట్ పథకంక్రిందకు ఈ జరుగుతున్న లోపం ప్రకారం ఎక్కువమంది జనం వచ్చేఅవకాశం ఏర్పడుతుందనిగూడా వీరు యోచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఈ ప్రతిపాదనను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోగూడా అధిక సంఖ్యాకులు బలపరచున్నట్లు అభిజ్ఞులు చెప్పుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆర్డర్ స్టాన్డ్ట్

ధర్మాదాయ సంస్థలు—విశాఖపట్నంజిల్లా—అనకాపల్లి తాలూకా, అనకాపల్లిటౌను—చింతావారి బంగళా—క్రమపరిపాలన—ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టము 1951—పాడిగింపు—ఆఖరు ప్రకటన—జారీ—

హోమ్ (ఎండోమెంట్స్—I) డిపార్టుమెంటు

G. O. Ms. No. 2349/26-12-'62

మరల చదువబడినవి :

G. O. Ms. No. 1121 హోమ్/13-5-1959

(2) మరియు శ్రీమతి కే. లక్ష్మీదేవమ్మ మరియు తేది 1-7-1959 గల అర్జీ.

(3) శ్రీ ఎస్. సింహాచలం మరియు ఇరువురు 5-8-1959 తేదీగల అర్జీ.

(4) కమిషనర్, H. R. & C. E. (A) Dept Lr. A1/6192/57/30/28-7-61

(5) బోర్డ్ ఆఫ్ రెవెన్యూ LDis. C. 5300/59/13-10-61.

(6) బోర్డ్ ఆఫ్ రెవెన్యూ LDis. C4/3360/62/3-8-62.

ఆర్డరు

ప్రభుత్వమువారు తమ G.O.Ms. No. 1121 హోమ్ తేది 13-5-1959 గల ఉత్తర్వుద్వారా 1951 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతము) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టములోని సెక్షన్ 3 సబ్‌సెక్షన్ (1) ప్రకారము ప్రకటనచేస్తూ, సదరు ప్రకటనలో, విశాఖపట్నంజిల్లా, అనకాపల్లి తాలూకా, అనకాపల్లి టౌనునందు "చింతావారి బంగళా" అని పిలువబడే ధర్మాదాయసంస్థకు సదరు చట్టమును, చట్టమునకనుసరించి చేసిన నిబంధనలను వర్తింపజేయ నుద్దేశ్యము కలిగియున్నామనియు తెలియపరుచునూ, ఈ విషయమునందు ఆసక్తిగల వ్యక్తులందరినుండి, పై చట్టమును, చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలను వర్తింపజేయుటకు అభ్యంతరములు వున్నచో వివరములు వ్రాయవలెనని ప్రకటించి, ఆ ప్రకటనకు అనుసరించి శ్రీమతి కే. లక్ష్మీదేవమ్మ, మరియు శ్రీమతి కే. సుందరమ్మ తేది 1-7-1959 గల ఒక అర్జీ దాఖలు చేసికొనిరి. అందులో తమకు ప్రస్తుతము వివరణలో నున్న ధర్మాదాయ సంస్థను ప్రభుత్వమునకు స్వాధీనపరుచుటకు మట్టి లక్ష్యణలేదనియు, తమ తండ్రి గారైనట్టి శ్రీ ఎస్. సింహాచలం మాత్రప్రకారము బంగళా చుట్టుపుండే ఖాళీస్థలములుకూడా తీసికొనవలసినదనియు తెలుపుకొనియున్నారు. అయితే శ్రీ ఎస్. సింహాచలము మరి యిద్దరు 5-8-1959 తేదీగల క్రమ అర్జీలో ప్రథమ నోటిఫికేషన్ జారికి తమ లక్ష్యణ తెలిపియున్నారు. వారు మొదటి టి. డీలో తెలిపిన వేరములను నిరాకరిస్తూ, అనకాపల్లి మునిసిపాలిటీ వారి టి. ఎస్. నెం. 811/1, టి. ఎస్. నెం. 811/2ల భూమి అంతయు తమ స్వంత భూమునని తెలుపుకొనియున్నారు.

3. ప్రభుత్వమువారు, హైదరాబాద్ సందర్శి హిందూమత, ధర్మాదాయ సంస్థల (పరిపాలన) శాఖ వారితోను, రివిన్యూబోర్డు వారితోను, సంప్రదించి పై అర్జీలను జాగ్రత్తగా పరిశీలించిరి. వివరణ రికార్డు ననుసరించి, పిటిషనర్ల లక్ష్యణలు న్యాయమైనవి కానిబుజువుపరచబడినది. కాబట్టి సదరు ధర్మాదాయ సంస్థ క్రమముగా నిర్వహింపబడుచుండుటలేదని ప్రభుత్వమువారికి నమ్మకము కలిగినది. అందువలన సదరు ధర్మాదాయసంస్థ క్రమ నిర్వహణ నిమిత్తము, 1951, ఆంధ్రప్రదేశ్, (ఆంధ్రప్రాంతము) హిందూమత, ధర్మాదాయ సంస్థల చట్టమును, మరియు సదరు చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలను, అనకాపల్లి టౌనులో "చింతావారి బంగళా" అని పిలువబడే ధర్మాదాయ సంస్థకు అనకాపల్లి మునిసిపాలిటీ టి. డి. నెం. 1271 కి చెందిన సర్వే నెం. 535/1 లోని 80 సెంట్ల భూమికి తప్ప మిగత భాగమునకంతకు వర్తింపజేయవలసినదిగా ఉత్తర్వులు జారీచేస్తున్నారు.

ఈ ఉత్తర్వుకు జతపర్చియున్న నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ గెజెటునందు ప్రకటింపబడును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరువారి ఆజ్ఞానుసారము, వారి పేరుతో)

దిల్‌సుఖ్‌రామ్,
ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి,

అనుబంధ నోటిఫికేషన్

ఈ క్రింద షెడ్యూలులో వివరించిన సదరము విశాఖపట్నంజిల్లా, అనకాపల్లి తాలూకా, అనకాపల్లి టౌనునందు "చింతావారి బంగళా" అని పిలువబడే ధర్మాదాయ సంస్థ పరిపాలనయందు లోపములున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి విన్నపములు వచ్చినందునూ,

సదరు ధర్మాదాయ సంస్థ క్రమముగా నిర్వహింపబడుట లేదని నమ్ముటకు ప్రభుత్వమునకు తగిన కారణములు వున్నందునూ,

1951, హిందూమత, ధర్మాదాయసంస్థల చట్టము (అక్టు XIX ఆఫ్ 1951) సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) యొక్కనిబంధన ననుసరించి, యిదివరకే ఒకనోటీసు ప్రకటింపబడి యున్నదునూ,

సదరు నోటీసు ననుసరించి, అందుకొనబడిన ఆక్షేపణలు, సంబంధిత ప్రభుత్వమువారు ఆలోచించియున్నందునూ,

సదరు ధర్మాదాయసంస్థ క్రమనిర్వహణ విషయమై, పైనెరపిన చట్టమునూ, సదరు చట్టము ననుసరించి చేయబడిన నిబంధనలనూ యీ సంస్థకు వర్తింపచేయుట అవసరమని ప్రభుత్వమువారు భావించియున్నందునూ,

అందుచేత, ఇప్పుడు, పై చట్టముయొక్క సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) ననుసరించి పొందిన అధికారము నుపయోగించుచూ, ఆంధ్రప్రదేశ్ గవర్నరు సదరు చట్టముయొక్క నిబంధనలన్నియు, మరియు సదరు చట్టము ననుసరించి చేయబడిన ఇతర నిబంధనలన్నియు, టి. డి. నెం. 1271 కి చెందిన ఎస్. నెం. 535/1 లోని 0-80 సెంట్లు మినహాయించి, యీ ధర్మాదాయసంస్థకు యీ నోటీసుద్వారా వర్తింపజేయుచున్నారు.

షెడ్యూలు

1. అనకాపల్లి మునిసిపల్ హద్దులలోని టి. ఎస్. నెం. 811/1 నిర్ణీతములోగల బంగళాలో బ్రాహ్మణ యాత్రికులకు ఉచిత నివాసవసతి కల్పింపవలసినదిగా, నిర్దేశింపబడిన ధర్మాదాయ సంస్థయొక్క ఉద్దేశ్యములు నిర్వహింపబడుటలేదు. ధర్మాదాయ సంస్థల భూములు యిజారాదార్లు ఈ బంగళాను తమ వ్యవసాయ ఫలసాయము వగైరాలను నిల్వ ఉంచుటకై ఉపయోగించుచున్నారు.

ఎండోమెంటు సక్రమనిర్వహణకు ప్రతికూలముగా, సత్రముయొక్క భూమియందు యిజారాదార్లు నున్నపుబట్టీ వేయించి, తమ స్వంత నివాసములకును, పూరకప్రక్షాళనలనిర్మాణమునకును కావలసిన సున్నము తయారుచేసికొనుచూ, అద్దెలు చెల్లించకుండిరి.

3. ఎండోమెంటు సక్రమనిర్వహణకు ప్రతికూలముగా, సత్రముభవనము మరమత్తులు లేక శిథిలావస్థలో నుంచబడినది.

4. ఎండోమెంటు సక్రమనిర్వహణకు ప్రతికూలముగా, ధర్మాదాయసంస్థ భూములు బహిరంగవేలములో యేనాడుగాని యిజారాకు యివ్వబడలేదు.

5. ఎప్పుడు, ఎట్టి లెఖలు, ప్రస్తుతపు ట్రస్టీచేగాని లేక అతని పూర్వీకులచేగాని, వ్రాసియుంచి, సదరు సంస్థయొక్క ఆదాయ వ్యయములు లెఖకట్టబడలేదని ధృవపర్చబడినది.

* వర్గ ప్రకటనలు *

ఏజెంట్లు కావలెను

నూ మేలురకము కార్పెట్లు, బెడ్‌షీట్లు, కమిషన్ పద్ధతిపై నిర్మించుటకు ఏజెంట్లు కావలెను. Shri Bagwan Textiles, PO. Bhavani (Via) Erode S.I.

మోటారు అమ్మకము

మ్యాచ్‌లెస్ (Matchless) 54 మాడల్ (Model) 500 C.C. ట్విన్ (Twin) మోటారుసైకిలు ఎక్స్‌ట్రా ఫిటింగ్ (Extra fiting) తో నవీ నుంచి కండిషను (Condition) లో వున్న L బండి అమ్మబడును. వివరములకు : కె. సుదర్శనరావు, రాయల భవనము, 20/379, రాధాకృష్ణ నగరు, కడప, వారితో సంప్రదించండి.

రిజిష్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికక్షీరపాయసంలో (ఖీర్)3-10-63 పౌర్ణమి రాదు పుచ్చుకుంటే: ఉబ్బసం, రొమ్ముబిడిశం, పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. Manager, Shri MahatmaSidh Baba Sewa Ashram, P.O. Chitrakot, U.P.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, జిల్లాలకు చెంది, ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్యులేషన్ పరీక్ష అయిన అభ్యర్థుల నుండి, 1963 అక్టోబరులో ప్రారంభింపబడు సర్టిఫైడ్ లేబరేటరీ టెక్నీషియనుల కోర్సునందు ప్రవేశించుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ కోర్సు కాలపరిమితి 2 యేండ్లు.

మరియు 1963 అక్టోబరునుండి ప్రారంభింపబడే సర్టిఫైడ్ లేబరేటరీ అటెండెంట్ల కోర్సులో ప్రవేశించుటకు, శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలకు చెంది ఎస్.ఎస్.ఎల్.సి. లేక మెట్రిక్యులేషన్ పరీక్షకు హాజరైయున్నవారు దరఖాస్తు చేయవచ్చు.

ఈ కోర్సులకు దరఖాస్తుచేసే అభ్యర్థులు ప్రవేశమునాటికి 20 యేండ్ల వయస్సు నిండిన వారుగా వుండకూడదు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలకు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి మూడుయేండ్లవరకు పొడిగింపబడును. ఈ అభ్యర్థులను స్టయిఫండు పద్ధతిపై తీసికొనెదరు. శిక్షణకాలములో ప్రతి అభ్యర్థికి స్టయిఫెండుగా రు.25/—లు చెల్లించబడును

దరఖాస్తుపారములు, రు. 1/— (ఒక్క రూపాయి మాత్రము) మనియార్డరుద్వారా పంపితిగాని, లేక ఆఫీసుకౌంటరులో లంచముగా గాని చెల్లించి, ప్రిన్సిపాల్ ఆంధ్ర మెడికల్ కాలేజి, మహారాణిపేట పోస్టు, విశాఖపట్నం—2 వారి ఆఫీసునుండి పొందవచ్చును.

దరఖాస్తుపారముంకై ఉత్తరములు అందుకొనుటకు ఆఖరుతేది 21-9-63, మరియు భర్తీచేసిన దరఖాస్తులు ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నము—2 వారి ఆఫీసులో అందుకొనుటకు ఆఖరుతేది24-9-63

ప్రిన్సిపాల్,
ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖపట్నము.

టెండరు నోటీసు

వెల్లూరుజిల్లా, బోగోలు పంచాయితీకి యీ క్రింద తెలుపబడిన సామగ్రిని సప్లయి చేయుటకై సీలువేసిన టెండర్లు తే 25-9-63 ది చేరునట్లు పంపుకోవలసినదిగా కోరడమైనది. అదేరోజున సాయంకాలం 4-30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	సామగ్రి వివరములు	కావలసిన సంఖ్య	డిపాజిట్టు
1.	ఆర్. సి. సి. డ్రయిన్స్ (నెత్తపాయు తొట్లు)	ఇరువది	30/-
2.	పైర్లతోగూడిన, చేతితాగుడు చెత్తనింపు బండి	ఒకటి	50/-
3.	గార్బేజ్ రికార్డు రాక్ (ఏడు అరలు గలది)	ఒకటి	25/-

షరా : టెండరులో సామగ్రియొక్క పూర్తి వివరములు తెలియజేయవలయును.

(సం) **జి. నరసింహారావు,**
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. బోగోలు పంచాయితి.

శ్రీధాతంగం

మోహన్ బగన్ పై బి. ఎన్. రైల్వే గెలుపు

ఐ. ఎఫ్. ఏ. షీల్డ్ క్వార్టర్ ఫైనల్ ఫలితం

సాహినీస్—(మద్రాస్) ఫోన్ : 41310
రాజకుమారి థియేటర్
పాండీబజార్, టి. నగర్, మద్రాసు-17.
ఆదివారము 15-9-63 మ॥ 12 గం॥లకు
తగ్గింపు రేట్లలో
దొంగల్లో దొర (తెలుగు)
ఎ. నాగేశ్వరరావు, ఆర్. నాగేశ్వరరావు, జమున, జి. వరలక్ష్మి.

కలకత్తా, సెప్టెంబర్ 12; నేడిక్కడ ఐ.ఎఫ్.ఏ. షీల్డ్ (ఫుట్‌బాల్) టోర్నమెంటులో నిరుటి విజేతలైన మోహన్ బగన్‌ను బి. ఎన్. రైల్వే 2.0 గోలులతో ఓడించి సెమిఫైనలులో అడుగు పెట్టింది.

ఆట మొదటి భాగంలో ఇన్‌సైడ్ రైట్ రాజేంద్రమోహన్ విరామానంతరం బాల్ సైడ్‌రైట్ బి. మిత్రా చెరి ఒకగోలు చేశారు. లెఫ్ట్‌బాట్ వరహాలు, లెఫ్ట్‌ఇన్ అప్పలరాజు కూడా ప్రతిభావంతంగా ఆడినారు.

బి. ఎన్. రైల్వే విజయానికి రక్షణశ్రేణి యిచ్చిన తోడ్పాటు అంతా యింతా కాదు. స్టాపర్ అరున్ ఘోష్, బ్యాక్స్‌పాండుగుప్తా, రైట్ హాఫ్‌పర్ అలిమోహన్ బగన్‌ఫార్వర్డ్లను ధాటిగా ఎదిరించడమేకాక తమ ఫార్వర్డ్లకు అతివేర్పుగా బంతి అందించి ఆట పురోగతికి ప్రధానకారకులైనారు.

మోహన్‌బగన్‌కు తంగరాజ్ గోల్‌కీపర్‌గా ఆడినారు.

భారత హాకీ జట్టు విజయం

కోన్ ఎలివెన్‌కు నాలుగు గోలులు

మొంబాసా, సెప్టెంబర్ 13: నిన్నసాయంకాలం మొంబాసాలో జరిగిన హాకీ మ్యాచీలో అఖిలభారత హాకీజట్టు కోస్ట్ ఎలెవెన్‌పై 4-0 గోలులతో గెలుపొందింది.

హర్జీందర్‌సింగ్ రెండు గోలులు, బందుపాటిల్, జోగిందర్‌సింగ్ చెరి ఒకగోలు సాధించారు.

భారతీయులకు ఇది రెండవ గెలుపు, మొట్టమొదటిమ్యాచీలో నైరోబీపై గెలుపొందారు.

మద్రాసులో యూనివర్శిటీ టేబుల్ టెన్నిస్

ఆంధ్ర, ఉస్మానియాలు పాల్గొంటువట

మద్రాసు, సెప్టెంబర్ 12 : దక్షిణ మండలం అంతర్విశ్వవిద్యాలయ టేబిల్ టెన్నిస్‌పోటీలు మద్రాసులో అక్టోబర్‌విడవ తేదీనుంచి 10వ తేదీవరకు జరుగుతవి.

పురుషులపోటీలలో 12 విశ్వవిద్యాలయాలు, స్త్రీలపోటీలో ఏడు విశ్వవిద్యాలయాలు పాల్గొంటవి.

పురుషులవిభాగంలో ఉస్మానియా క్వార్టర్ ఫైనలుకు 'బై' లభించింది. పూనా—కర్ణాటకమ్యాచీలో గెలుపొందినవారితో పోటీపడుతుంది. ఆంధ్ర, క్వార్టర్ ఫైనలుముందు మ్యాచీలో ఎస్. వి. విద్యాపీఠంలో ఆడుతుంది. స్త్రీల పోటీలలో ఉస్మానియా పాల్గొంటున్నది; ఆంధ్ర పాల్గొనడంలేదు.

మద్రాసు ఫుట్‌బాల్

ఐ. సి. ఎఫ్, తిరుచీ పోటీ "డ్రా"

మద్రాసు, సెప్టెంబరు 12 :

ఎమ్. యు. సి. రజతోత్సవం ఫుట్‌బాల్ టోర్నమెంటులో సెమిఫైనలు మొదటిభాగం మ్యాచి ఇంటర్‌గల్ కోచ్‌ఫ్యాక్టరీకి, తిరుచీ డిస్ట్రిక్ట్ ఫుట్ బాల్ అసోసియేషన్‌కు జరుగగా ఎటూ గోలుగాకుండా "డ్రా" అయింది.

పోటీ ఏమీ రక్తికట్టలేదు. ఆటగాళ్ళు కుత్సితాలకు దిగారు.

పంజాబ్‌కు ఆజాద్ ట్రాఫీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: 1961-62 సంవత్సరానికి "అబుల్‌కలాం ఆజాద్ ట్రాఫీ"ని పంజాబ్ విశ్వవిద్యాలయం సాధించింది. వరుసగా నాలుగు సంవత్సరాలనుంచి పంజాబ్‌కు ఈ క్రీడా విశిష్టత లభించుతున్నది.

జాతీయ, అంతర్జాతీయ క్రీడోత్సవాలకు ఎక్కువమంది ఎథ్లేట్‌లను పంపే యూనివర్శిటీకి ఆజాద్ ట్రాఫీ బహూకరించబడుతున్న విషయం పాఠకులకు విదితమే.

బందరు, సెప్టెంబరు 11: ఇక్కడ ఈ నెల 5 వ తేదీన పార్కువద్ద సంభవించిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైనవారికి కుటుంబానికి రు 30 ల వంతున ప్రభుత్వం సహాయం చేసింది. కొత్తగా ఇళ్లు కట్టుకునేందుకుగాను లయన్సు క్లబ్‌వారు ఒక్కొక్క కుటుంబానికి రు 20 ల చొప్పున సహాయం చేశారు.

న్యూస్ ప్రింట్ దిగుమతులు

సుంకాల తగ్గింపు ఉండదని మంత్రి జవాబు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: న్యూస్ ప్రింటు దిగుమతి, విదేశీద్రవ్యం కేటాయింపుగా పెంచే అవకాశంలేదని, అంతర్జాతీయ వాణిజ్యరాష్ట్రమంత్రి శ్రీ మనూభాయ్‌షా ఇవాళ రాజ్యసభలో చెప్పారు.

న్యూస్‌ప్రింట్‌పై సుంకాలను తగ్గించే ఆలోచనకూడా లేదేదని లయన వెల్లడించారు.

అంతర్జాతీయ వార్తాపత్రిక సంపాదకుల సమాఖ్య అన్ని దేశాలు న్యూస్‌ప్రింటుపై సుంకాలను రద్దుచేయాలని కోరుతూ మే 26 చేసిన తీర్మానం ప్రభుత్వదృష్టికి వచ్చింది అని శ్రీ ఎ. డి. మణి అడగ్గా లేదుఅనిమంత్రి షా సమాధానమివ్వారు.

న్యూస్‌ప్రింట్‌పై సుంకాలుతగ్గించే ఆలోచన ఏమైనా ఉన్నదాలంటూ వచ్చిన కొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తు "టారిఫ్ తగ్గింపులపై కెనెడీ చర్చలఫలితంగా, బదుగు దేశాలు బదులుకో బదులుగా సుంకాలనుతగ్గించడం ఉండదని", "గాట్"దేశాలకుప్రభుత్వం స్పష్టం చేసినట్లు చెప్పారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50 ; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, సెప్టెంబర్ 15

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీతశిక్షణ 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము 7-45 మందాల జగన్నాథరావు: వీణ 8-15 దేశభక్తి పాటలు బృందగానం 8-30 మందాల జగన్నాథరావు: వీణ 8-45 పిల్లలకు పాటలు 9-00 బచ్చాం కేలియే 9-30 ప్రసారసమాప్తి.

మ. 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన, ప్రాదేశిక సుగం సంగీత్ 2-10 ఉ. వా. 2-20 బాలవిహారం పిల్లల కార్యక్రమము 3-00 విజయవాడలో 4-00 ప్రసారసమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 నగరవాణి: నగర శ్రోతలకు 7-15 మెహఫిల్-ఇ-షెర్ (ఉర్దూ) స్త్రీయుకవిత 7-30 (ఉర్దూ) ప్రసంగం 7-40 విరామసంగీతం 7-45 బి వరకు 8-00 చిత్రసీమ 8-30 ఢిల్లీనుండి రిలే 8-45 మంచాల జగన్నాథరావు: వీణ 8-55 నేటి ముఖ్యాంశాలపై చర్చ 8-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 బి వరకు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

(252.1 మీ.)

(89. 42 మీ.)

ఉ. 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీ.)

8-00 ఎ వరకు 8-30 డి. సీతాలక్ష్మి సి. కువ్వస్వామి: సెలిలిన్ 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీ)

మ. 12-30 ఎ వరకు 2-10 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ 2-20 ఎ వరకు 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీ.)

సా. 6-00 ఎ వరకు 6-20 గ్రామ. కార్య. 7-15 గ్రామ. కార్య. 7-30 వాద్యగోష్ఠి 7-45 లలిత సంగీతం : వి. వసంత 8-00 ఎ వరకు 9-15 భారతదేశం: చైనాభూతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వరకు 9-45 సంగితామృతం : ఎస్. ఎల్. వసంతకుమారి 10-30 ఎ వరకు 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని భద్రాద్రిరామ సుప్రభాతం 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము 7-45 త్యాగరాజకృతి సమూహగాయ 8-15 దేశభక్తిగేయాలు 8-30 పాలవెల్లి పిల్లలకార్యక్రమం 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 మన్నార్‌గుడి సావిత్రి అమ్మాల్ గోటువాద్యం 1 రంగవల్లి స్త్రీల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 1-40 హిం. వా. 2 వాతావరణ సూచన ప్రసారసమాప్తి. 3 దర్బచూర్ణ నాటిక శరచంద్రచటర్జీ నవల ఆధారంగా 4 ప్రసార సమాప్తి.

సా. 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటిశీర్షిక 6-20 గ్రామస్థుల కార్యక్రమం అంగుళీప్రదానం కథాకాలక్షేపం 7-15 గ్రామస్థులకార్యక్రమం బావగారి కబుర్లు 7-30 వావిలి కృష్ణమూర్తి 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 సిల్మ్ సంగీతం 8-55 నేటిముఖ్యాంశాలు 9-15 భారతదేశం చైనాభూతం 9-25 ఈ వెలపాట 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 లలితసంగీతం కె. ప్రియంవద 10 మన్నార్‌గుడి సావిత్రిఅమ్మాల్ గోటువాద్యం 10-35 వాతావరణసూచన ప్రసారసమాప్తి జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుదిప్పాడల్‌గల్ 7-00 అరుల్‌వాక్కు మతగ్రంథపఠనం 7-05 ఈ మాసపు పాట 7-10 నేటి కార్యక్రమ వివరణ వాతావరణ సూచన 7-15 త. వా. 7-30 చిత్రగానం 8-10 తిరుప్పావై 9-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కీర్తనమాల 1-00 హిందూస్తానీ సంగీతం ఎకానమ్ ఖయాల్ 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతమంజరి 2-00 త. వా. 2-10 ఆంగ్ల కార్యక్రమం 2-25 కె. గోపాలస్వామి చెట్టి 3-00 బి వరకు 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ధర్మాంబాల్ వైద్యనాథన్ 6-05 ప్రాంతీయ కౌయిదిగల్ 6-15 కౌయిది కుప్పగల్ 6-20 గ్రామస్థులకు 7-15 త. వా. 7-30 మల్లెక్కుడి పి. వైద్యనాథన్ 8-00 ధర్మాంబాల్ వైద్యనాథన్ 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 రేడియో వార్తలు 8-55 విరామ సంగీతం 9-00 మల్లెక్కుడి పి. వైద్యనాథన్ 9-30 పాయ్యిం మెయ్యిల తమిళ రూపకం 9-45 లంపరీపో పాళ్యానం పారికథ పి. సరస్వతీబాయ్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 13: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ మార్కెట్	
1. సున్నబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	52/54
3. అక్కుళ్ళబియ్యం	56/60
4. నంబరు 19 బియ్యం	52/58
5. గొట్టిబియ్యం	48/49
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. కె. కే. బియ్యం	
8. కుసుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
10. ఢిల్లీబొగలు బియ్యం	
11. తెల్ల జొన్నలు	40/44
12. చప్పి జొన్నలు	29/36
13. పచ్చ జొన్నలు	32/34
14. పసుపు	138/146
15. కందులు	68/75
16. ఎర్రకందులు	62/71
17. పెసలు	39/44
18. మినుములు	60/66
19. శనగలు	19/51.50
20. ఉలవలు	28/29
21. బెల్లము	110/120
22. మిర్చి	160/255
23. చింతపండు	32/75
24. ఉల్లిగడ్డ	26/28
25. గోధుమలు	58/67
26. కుక్క గోధుమలు	52/53
27. కుసుమలు	47/49.50
28. నువ్వులు	75/100
29. ఇలాకి పలుకు చిన్నది	80/88
30. ఇలాకి పప్పు పెద్దది	112/115
31. ఆముదాలు	58.50/60
32. పత్తి గింజలు	35/36.50
33. నూనె	20 00
34. పెద్ద కందిపప్పు	95/98
35. చిన్న కందిపప్పు	88/91
36. పెసరపప్పు	87/89
37. శనగ పప్పు	58/61
38. పీస శనగ పప్పు	57/61
39. మినపప్పు	74/75
40. అంక పప్పు	54.00
41. ధనియాలు	55/65
42.	60/62

వెండిమార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 13: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము	రు. 232-00
2. వెండి 10 గ్రాములు	రు. 2-35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 13 :

వెండి కిలోగ్రాం	రు. 235.00
వెండి (చిల్లరధర) (10 గ్రామ్‌లురు.	2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రెడి	రు 190.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా)	రు. 31.00

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 143

వేరుశెనగ కాయలు

(మేలురకం పంట 80 కిలోగ్రాం)

బోల్డు	82-00
సుపీరియర్	84-00
శీతకాలపు పంట	81-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 52-50
ఆలోన్	రు. 51.25
రాజా	రు. 51.25

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, సెప్టెంబర్12: అక్టోబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి :

ప్రారంభం ధర	33.55
ముగింపు ధర	33 57

మద్రాసు (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 ఎ వరకు 7-15 సంగీత మంజరి 7-30 అన్నమాచార్య కృతులు: సంధ్యానందన శ్రీనివాసరావు 8-15 ఎ వరకు 9-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 10-45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము 11-30 కళారంగం మలయాళ కవంబ కార్యక్రమము 12-00 హిందూ మతశాస్త్ర కవంబ కార్యక్రమం 12-30 సూర్యకాంతి (తిరుచ్చినుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధుర గీతం 2-10 పాపమంగ్ 3-00 పూనమూర్ రామమూర్తి 4-00 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరకు 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు 6-30 కార్యక్రమ వివరణ 6-35 తోలలుకోరిన పాటలు 7-15 వాద్య సంగీతం 7-30 కొట్టుముదాపెరూపకం 8-15 దుష్టుడు 8-30 జి. ఎస్. దండపాణి. వీణ 8-55 నేటి విశేషాలు 9-15 భారతదేశం—చైనాభూతం 9-30 వార్తలు విశేషాలు 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

ప్రభుత్వనిర్ణయాలనుమందుగా పార్టీ సమావేశంలో చెప్పరాదు

ప్రతిపక్ష సభ్యుల విమర్శ: పత్రికా వార్తలు ప్రమాణంగా తీసుకోవద్దన్ నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 : ప్రభుత్వ విధానాలకు సంబంధించిన నిర్ణయాలను మంత్రులు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశాలలో ప్రకటించరాదని శ్రీయుతులు నాథ్ పాయ్ (ప్ర. సో.) హీరేన్‌ముఖర్జీ (కమ్యూ) ఎన్. జి. రంగా (స్వ. పా.) తదితర ప్రతిపక్ష సభ్యులు మనించారు. పార్లమెంటుది తిరుగులేని అధికారంగనుక సభలోనే అన్నినిర్ణయాలు వెల్లడిచేయబడాలని కోరారు. అయితే పాలక సభ్యులను ప్రజలను చికాకుపరచే సమస్యలు ఆపార్టీ చర్చించుకోవచ్చునన్నారు.

నిర్బంధ పొదుపు పథకం గురించిన విధాన నిర్ణయాలను వెనుకటిరోజున పార్టీ సమావేశంలో ప

భారత్ "ఫాసిస్టుదేశ"మని భుట్టో అసందర్భ ప్రలాపం

అంతర్జాతీయ కమ్యూనిజంకంటే భారత్ వల్లనే ఎక్కువ ప్రమాదమట

కరాచీ, సెప్టెంబరు 12: పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో నేడు భారత దేశాన్ని "ఫాసిస్ట్" దేశమని అంటూ, రెండవ ప్రపంచ యుద్ధంనాటి నాజీ జర్మనీ, అదీ ఒకే వర్గానికి చెందినవని నోరు పారేసుకున్నారు.

సమితి సర్వప్రతినిధి సభ 18 వ సమావేశంలో తమ దేశం ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించేమిత్తం ఈనేత సాయంత్రం ఇక్కడనుంచి న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్ళేముందు విలేఖరులతో మాట్లాడుతూ ఆయన ఈ అలోపనచేశారు.

పాకిస్తాన్ భద్రతకు అంతర్జాతీయ కమ్యూనిజంకంటే పాసిస్ట్ భారతదేశం"వల్ల ఎక్కువ ప్రమాదం ఏర్పడిందని శ్రీ భుట్టో అన్నారు.

తమ ఈ అభిప్రాయాలను సమర్థించుకునేందుకు, రెండవ ప్రపంచయుద్ధకాలంలో బాజీజర్మనీకి వ్యతిరేకంగా మిత్రరాజ్యాలు సోవియట్ యూనియన్‌తో చేతులుకలిపి, పోజీ ప్రమాదానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ఉండటాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

భారతదేశం సాయుధశక్తి ఏమాత్రం అభివృద్ధిచెందినా, దానివల్ల పాకిస్తాన్‌కు అంతర్జాతీయ కమ్యూనిజంకంటేఎక్కువప్రమాదం కలగరించగలదని పాకిస్తాన్ అమెరికాకు స్పష్టం చేసిందని శ్రీ భుట్టో చెప్పారు.

అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ జార్జిబాల్ ఇటీవల రావల్పిండిలో అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌తోనూ, తమతోనూ మంతనాలు జరిపినప్పుడు ఈ అభిప్రాయం వ్యక్తంచేయటం జరిగిందని ఆయన వెల్లడించారు.

చైనాదాడిని భారతదేశం ప్రతిఘటించలేదని చివరకు భారతదేశం ఆదేశంతో ఒక మతలబు కుదుర్చుకోకతప్పదని పాకిస్తాన్ ప్రపంచానికి చెబుతున్నమాటలనే విదేశాంగమంత్రి పునశ్చరణ చేశారు. ఏతాతాత భారతదేశం కొత్తగా నిర్మించుకొన్న సైనికశక్తి పాకిస్తాన్‌కు ప్రమాదకరం కాగలదన్నారు.

ఈ కారణంగా భారత ఉపఖండంలో బలాబలాలు సమంగా ఉండేట్టు చూడటం అవసరమనీ, ఇది భారత పాకిస్తాన్‌దేశాలు ఆయుధాల కోసం పోటీపడటంవల్లకాక, కాశ్మీర్‌వివాదం పరిష్కారంద్వారా సాధ్యంకాగలదనీ శ్రీ భుట్టో వాదించారు.

ఇరుగుపొరుగు రాజ్యాలతో తన సంబంధాలు అభివృద్ధిపరచుకొని, ఈ ప్రాంతంలో ఉద్రిక్తతను తగ్గించేందుకు మరొక ముందడుగుగా పాకిస్తాన్ చైనాతో తన స్నేహసంబంధాలను పెంపొందించజేసుకుంటోందని శ్రీ బాల్‌కు తెలియజేసినట్టు విదేశాంగమంత్రి చెప్పారు.

అఫ్గనిస్తాన్‌తో తన సంబంధాలను అభివృద్ధిపరచుకొనటం, నేపాల్, సింహళదేశంతో స్నేహసంబంధాలు ఏర్పాటు చేసుకొనటం ఇందుకు ఉదాహరణలుగా పాకిస్తాన్ పేర్కొన్నది.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇటీవలే నేపాల్‌వెళ్ళి వచ్చారనీ, తమ ఈనీడు డిసెంబరు మాసంలో సింహళంలో పర్యటించవచ్చునని శ్రీ భుట్టో తెల్పారు.

శ్రీ బాల్‌తో జరిపిన చర్చలు "ఫలప్రదం" అయ్యాయనీ, తమ ఉభయదేశాల మధ్య దెబ్బతిన్నాయన్న సంబంధాలు బాగుపడ్డాయనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్ అమెరికా దేశాలు ఇప్పుడు పరస్పరం బాగా అర్థం చేసుకున్నాయనుకూడా ఆయన చెప్పారు.

శ్రీ బాల్ ఏవిధమైన తుది హెచ్చరికనైనా తీసుకురాలేదనీ, చర్చలు దాపరికం లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగాయనీ విదేశాంగమంత్రి తెల్పారు.

చర్చల సందర్భంలో ఆర్థిక సహాయం పనక్కర్లేని ప్రత్యేక పథకాల ప్రసక్తిగాని రాలేదన్నారు.

పాకిస్తాన్-చైనా విమానయాన ఒప్పందాన్ని ప్రస్తావించి తన భూభాగంమీదుగా విమానాలు వెళ్ళడానికి భారతదేశం అనుమతించకపోయినప్పటికీ పాకిస్తాన్ విమానాలు నడిపి తీరుతుందని శ్రీ భుట్టో అన్నారు.

ఢాకా విమానాశ్రయం అభివృద్ధికి సహకారం ఉపసంహరించాలని అమెరికా చేసుకున్న నిర్ణయంగూర్చి మాట్లాడుతూ, ఇది పశ్చిమ పాకిస్తాన్‌కంటే తెనుకబడిఉన్న తూర్పుపాకిస్తాన్‌కు సంబంధించిన నిర్ణయం కాబట్టి మరింత విచారకరమని శ్రీ భుట్టో అన్నారు.

అమెరికాలో ఉండగా అధ్యక్షుడు శ్రీ కెనెడీతోనూ వాషింగ్టన్‌లో తదితర అమెరికా నాయకులతోనూ మంతనాలు జరపాలని తాము ఆశిస్తున్నట్లు శ్రీ భుట్టో వెల్లడించారు.

ఫకూన్ స్థానాకు ఆఫ్ఘన్‌రాజు మద్దతు

న్యూయార్క్, సెప్టెంబరు 13: పాకిస్తాన్‌తో సత్సంబంధాలను అభివృద్ధిపరిచేందుకు ఆఫ్ఘనిస్తాన్‌వాంఛిస్తున్నదని, అయితే ఫకూనిస్థాన్ విషయంలో మాత్రం తమదైన ఖరీదీలో మార్పులేదని ఈ వ్యవహారంలో ఫకూన్‌లకు స్వయం నిర్ణయాధికారం వుండాలనే తాము వాంఛిస్తున్నామనిఆఫ్ఘన్‌రాజు శ్రీ మొహమ్మద్‌జహీర్ నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వికటం చేశారు.

అయన ఈ సందర్భంలో ఇంకా ఇట్లా అన్నారు: "ఇరుగు పొరుగువున్న రాజ్యాల మధ్య మంచి సంబంధాలు వుండవలసిందే, అది ఉభయదేశాలకు లాభదాయకం, కాని అక్కడి కొద్ది ఫకూన్‌ల ఆశలు, ఆశయాలు మేము కాదనలేము. మేము వారిని బలపరుస్తూనే వుంటాము."

సింకియాంగ్ రాజధాని: పాక్ విమానం రాక

చైనా ప్రతిపాదనపై త్వరలో ప్రకటన

రావల్పిండి, సెప్టెంబరు 10: చైనాలోని సింకియాంగ్ రాష్ట్రరాజధాని ఖన్‌గర్‌కు పాకిస్తాన్ విమానం ఒకటి నేడు చేరుకున్నది. 18 వేల అడుగుల ఎత్తున పామీర్ పీఠభూమి మీదుగా ఈ విమానం 2½ గంటలు ప్రయాణించింది. పాక్-చైనాలు ఇటీవల చేసుకున్న ఒప్పందం ఫలితంగా లాహోర్-ఖన్‌గర్‌ల మధ్య వాణిజ్య అవసరాలకు ప్రయాణాలు చేయడానికి వీలున్నదీ లేనిదీ నేడు పరీక్షించి చూశారు. విమానంలో చైనాకు పాక్ రాయబారి శ్రీ రజా, పాక్-చైనా సరిహద్దు నిర్ణయసంఘం చైనీస్‌సభ్యులు, పాకిస్తాన్ విమానసంస్థ మేనేజింగుడైరెక్టరు శ్రీ నూర్ ఖాన్ వున్నారు.

భద్రతా ఏర్పాట్లుగురించి చైనా చేసిన ప్రతిపాదన విషయమై విదేశాంగశాఖ ఒకటి రెండు రోజులలో ప్రకటనచేస్తుందని మంత్రి శ్రీ జడ్-ఎ. భుట్టో నేడు విలేఖరులకు తెలియజేశారు. సోమవారంనాడు ఈ వార్తను పాకిస్తాన్ టైమ్సు ప్రచురించింది. చైనా ఇదివరకే నోటిమాటగా పోమీ నిచ్చివుండట. శ్రీ భుట్టో రేపు కరాచీమీదుగా న్యూయార్కు వెడుతున్నారు.

ప్రణాళికా రచనలో ప్రధాన లోపాలు

ఆచార్య భావే విమర్శ

వారణాసి, సెప్టెంబర్ 12: ప్రణాళికా రచనలో మూలంలోనే లోపం జరుగుతోందని ఇంతవరకు, రెండుప్రణాళికలు అమలుజరిగి మూడవప్రణాళికలో కొంత అమలుజరిగినా గ్రామాలలో అతిదరిద్రులైన వ్యవసాయ కూలీల స్థితిగతులు బాగుపడకపోవడమే ఇందుకు నిదర్శనమని ఆచార్య వినోబాభావే "భూదాన్‌యజ్ఞ" అనే పత్రికలో ఒకవ్యాసంలో విమర్శించారు.

దేశంలో సంపత్తి పెరుగుతూవున్నకొద్దీ, ఆ సంపత్తు, అన్నివర్గాలవారికి, ముఖ్యంగా దారిద్ర్యంతో అధికంగా బాధపడుతున్నవారికి గూడా కొంత లభ్యమై వారిస్థితి బాగుపడుతుందని ప్రణాళికా రచయితలు అనుకుంటూ వచ్చారని, కాని ఇక్కడ అదిజరగలేదని ఆచార్య భావే ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

దేశంలో ప్రతిపర్గంలోను ధనిక, నిర్ధనిక భేదాలు ఏర్పడిపోయాయి అన్నారు.

కార్పరేషన్ పన్నులు

మద్రాస్, సెప్టెంబరు 12: బొంబాయిలోపాటు మద్రాస్ కార్పరేషన్‌కూడా కేంద్ర ప్రభుత్వము ఆస్తులపై పన్ను విధించుటకు కేంద్రము అనుమతిని కోరదలచింది. నగరములోని కేంద్రప్రభుత్వ ఆస్తుల వివరాలను కార్పరేషన్ ప్రస్తుతము సేకరిస్తున్నారు.



నేపాల్‌రాజు శ్రీ మహేంద్రసతీమణి శ్రీమతి రత్నలోకలిసి ఇజ్రాయిల్‌లో పర్యటనకుగాను తెల్లవారుజామున విమానాశ్రయంలో దిగగానే ఇజ్రాయిల్ అధ్యక్షులు శ్రీ జల్మన్‌షజర్, ప్రధాని శ్రీ లెవీ ఈషోల్ ప్రభృతులు ఘనమైన స్వాగతమిచ్చినప్పుడు తీసినచిత్రం. —యు. పి. ఐ.

చక్కెర పంపిణీ పద్ధతుల సంస్కరణ: మంత్రి వెల్లడి

కొత్త ఎగుమతులులేవని వివరణ: కోటాలు చాలినంత వున్నవని అభయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:

దేశంలో చక్కెర పంపిణీ మరింత సక్రమంగా జరిగేందుకు కొన్ని చర్యల విషయమై ప్రభుత్వం ఆలోచిస్తూ వున్నదని, వచ్చే నవంబర్ నుంచి 1964 అక్టోబర్‌లోగా చక్కెర ఉత్పత్తి పెరిగిన దాఖలాలు కనపడేవరకు అదనపు ఎగుమతులకు ప్రభుత్వం మాటయివ్వదలచలేదని నేడు లోక్‌సభలో ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారు.

దేశంలో చక్కెర పరిస్థితిపై మూడుగంటల సేపు జరిగిన చర్చను మంత్రి ముగింపజేస్తూ ఈ సంవత్సరం 3 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి చెయ్యబడుతుందని, ఇందుకు ఈ వరకే అనివార్యమైన హామీ యివ్వబడినవని చెప్పారు.

క్రితం సంవత్సరంలో పోల్చిచూస్తే లభ్యమయ్యే చక్కెరకోటా ఏమీ తగ్గలేదని, అయినా ధర పెరిగిపోయిందని వాక్రుచ్చారు. చక్కెర వ్యాపారంలో చెడుకు ఇది తార్కాణమన్నారు.

లభ్యమయ్యే చక్కెర కోటాలో కొద్ది హెచ్చు తగ్గులు తీవ్ర పరిణామాలకు దారితీస్తే అది చాలా ముఖ్య సమస్య అవుతుందని, ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసి వుంటుందని స్వరణ్‌సింగ్ అన్నారు.

పంపిణీ విధానాలో మార్పులు గురించి ఇదమిద్దంగా యిప్పుడే చెప్ప వీలులేదంటూ ధరల పెరుగుదలను నిరోధించడం మాత్రం అత్యవసరమన్నారు.

బల్లా అధికారులు అప్రమత్తత వహించినందున చక్కెర సమ్మతి పరిస్థితి చక్కబడిందని, అయితే ఇంకో మెరుగుపరచవలసిన అవసరం కలదని మంత్రి అన్నారు మరింత అప్రమత్తత వహించవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరబోతున్నామన్నారు. 400 మంది అక్రమ వ్యాపారస్థులపై రాష్ట్రప్రభుత్వాలు ఈవరకే చర్యలు తీసుకొన్నవన్నారు.

ప్రజాపంపిణీలకు సరిపోను చక్కెరకోటా వున్నట్లు తెలియజేసారు. నవంబర్‌నుంచి పరిస్థితి యింకా మెరుగుకాగలదన్నారు.

చెరకు ధరలు పెంచవలసిందని కొందరు చేసిన అభ్యర్థనలను పాటించవీలులేదంటూ మణుగుకు నాలుగు అణాలు పెంచిలేదే విషయాన్ని పరిశీలించేందుకు ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ కోరారు. చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని శ్రీ భగవత్ ఝా ఆజాద్ (కాం) సూచించారు. చర్చను ప్రారంభిస్తూ శ్రీ కాశీనాథ పాండే ప్రభుత్వం చర్యతీసుకోవటం చేయడానికి కారణం దేశంలో చక్కెర వాడకపుదీరును సరిగా గుర్తించకపోవడమేనన్నారు. వాడకం 1960-61 లో 22 లక్షల టన్నులుండగా, 1962-63 లో 26 లక్షల 40 వేలకు పెరిగిందని సైగా ఎగుమతి అవసరంకూడా కలదని, ఉత్పత్తి మాత్రం 1960-61 లో 30.28 లక్షల టన్నులనుంచి 1962-63 లో 21½ లక్షల టన్నులకు పడిపోయిందని వివరించారు. చెరకు ధరలు పెంచాలని, చక్కెర విధానం సవరించాలని కోరారు. శ్రీ డి. డి. పూరి (కాం) చక్కెర ధరల నిర్ణయంలో ఉత్పత్తి ఖర్చులు దృష్టిలో వుంచుకోలేదన్నారు. చెరకు ధర మణుగురు 2 గా నిర్ణయించాలని సూచించారు.

మోగదాదార్లపై 15-16కోట్లరూపాయల భారం పడగలదన్నారు.

1963-64 సంవత్సరానికి కొద్దిరోజుల క్రితం తను ప్రకటించిన విధానాన్ని సమర్థిస్తూ చెరకు ఉత్పత్తిదారుకు మణుగుకు 24 నయాపైసలవరకు ఇందుమూలంగా లభించగలదన్నారు.

అదనపు చక్కెర ఉత్పత్తికి ఫ్యాక్టరీ నిర్వాహకులు చెల్లిస్తున్న రేటు చాలునన్నారు కూడా.

చక్కెర ప్రస్తుత పరిస్థితి గురించి శ్రీ స్వరణ్‌సింగ్ వివరిస్తూ ఆగస్టు 31 వ తేదీన 5,02,000 టన్నుల చక్కెర నిల్వ వున్నదని, సెప్టెంబర్, అక్టోబర్‌లో దేశీయ భారతంలో 50 వేల టన్నులు ఉత్పత్తి చెయ్యబడుతుందని, వచ్చే రెండు నెలలో ఎగుమతి అవసరాలులేవని, ఆ పిమ్మటయినా 20 వేల టన్నులకుమించి ఎగుమతి చెయ్యవలసిన అవసరంలేదని, అంటే మొత్తానికి నెట్టుకు పోవచ్చునని తెలియపరిచారు.

"దేశంలో 33 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చెయ్యాలని ప్రభుత్వం తలపెట్టింది. ఇప్పుడువున్న సదుపాయాలతో 28 లక్షల టన్నుల ఉత్పత్తి సాధ్యపడుతుంది. అయితే గతానుభవంబట్టి మిగిలిన ఐదు లక్షల ఉత్పత్తి చెయ్యడం సాధ్యమేకావచ్చు. అంటే 1963-64 సంవత్సరంలో పరిస్థితి నిరాశజనకంకాదు" అని స్వరణ్‌సింగ్ అన్నారు.

చెరకుపండించేవారికి తమ రేటు పంటలకు వెంటవెంటనే డబ్బుకూలుకావడానికి, ఎక్కువ కాలం డబ్బుకువేచి వుండవలసిన అవసరం లేకుండా చెయ్యడానికి రాష్ట్రప్రభుత్వాలతో కేంద్రప్రభుత్వం సంప్రదిస్తుందని మంత్రి హామీయిచ్చారు. ఇందుకు సంబంధించిన సంబంధనలను సులభతరం చెయ్యగలమన్నారు.

కోయంబత్తూర్‌లోని చెరకు పరిశోధన సంస్థవంటిని ఉత్తరప్రాంతాలలోకూడా నెలకొల్పాలని కొందరు చేసినసూచనకు మంత్రి సమాధానమిస్తూ కోయంబత్తూర్ పరిశోధన ఫలితాలు ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్ లలో ప్రచారంలోకి తెస్తున్నామన్నారు.

అక్కడ ఒక పరిశోధనసంస్థ వున్నదని, పంజాబ్‌లోని కర్నాలుతో మరొక కేంద్రం ఉన్నదని తెలియజేశారు.

చక్కెరపై సైసెస్సువున్న రాష్ట్రాలలో సెస్సుమొత్తం సంబంధిత్తికి వినియోగించవలే సూచనలతో తానే కి భదిస్తున్నానన్నారు. పంజాబ్‌వంటి రాష్ట్రాలు ఈ మార్గాన్ని కనుసరించి అనుసరిస్తున్నవని చెప్పారు.

లాభదాయకంగా పనిచెయ్యని ఫ్యాక్టరీలను మంచిమార్గంలో పెట్టడానికి ఆలోచనలు జరుగుతున్నట్టు సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు. పరిశీలనలు పూర్తిఅయిన మీదట ఏదైనా చర్యతీసుకోడానికి వీలుపడుతుందన్నారు.

చెరకు ధర మణుగురు. 2 నిర్ణయించాలి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: దేశంలో వాడకానికి విదేశాలకు ఎగుమతికి వీలుగా చక్కెర అధికోత్పత్తి అవసరమని పలువురు సభ్యులు నేడు లోక్‌సభలో 2½ గంటలసేపు చక్కెర పరిస్థితిపై జరిగిన చర్చలో సూచించారు. అయితే చెరకుధర మణుగు 1-కి రు 2 కనీసం వుండాలిమాత్రం అన్నివర్గాలవారు గట్టిగా వాదించారు. పిల్లలనుంచి డబ్బు రాబట్టుకోవడంలో రైతులకు ఇబ్బందులు కూడదని కోరారు.

చక్కెర కుంభకోణం గురించి దర్యాప్తు

వచ్చేయేడు ఇతోధికంగా బియ్యం, ధాన్యం సేకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: రాష్ట్రప్రభుత్వాలు ఆహార, సివిల్ సప్లయిస్‌శాఖ కార్యదర్శులు చేటి ఉపయిక్కడ కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి అధ్యక్షతను సమావేశమై 1963-64 సంవత్సరంలో ఇతోధికంగా బియ్యం సేకరించడానికి అనుసరించదగు సాధ్యసిద్ధాలను గురించి చర్చించారు.

కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ శంకర్ ప్రారంభోపన్యాసంలో దిగుమతులు తగ్గింపు ఆవశ్యకతను ప్రస్తావించి పీల్చి సంపాదించుకోవడం అంటే మిగులు రాష్ట్రాలన్నీ బియ్యం సేకరణను వృద్ధిపరచి ఇప్పటి అవసరాలను తీరడమేకాక, వచ్చే కొలదిసంవత్సరాలలో 20 లక్షల టన్నుల బియ్యం అవసరాలకు నిల్వచేయడానికి కృషిచెయ్యాలన్నారు.

దేశంలో ఆహారపరిస్థితి ముఖ్యంగా ప్రస్తుతపు పంటల పరిస్థితిని సమీక్షించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చెయ్యబడిందన్నారు.

పంటల విషయమై ఆచ్చరమైన అంచనా వెయ్యడంఇప్పుడు సాధ్యంకాకపోయినా అవకాశాలను లెక్కకట్టి అభ్యమైనసమాచారంబట్టి భావికార్యక్రమాన్ని ఉజ్జాయింపుగా నిర్ణయించడం మంచిదన్నారు.

1963-64 లో దేశమంతటా ధాన్యమైన ధరలకు పుష్కలంగా సప్లయి చేసేందుకు బియ్యం సేకరించడం ప్రభుత్వం అభిమతమై వున్నదన్నారు. రైతుకు గిట్టుబాటుధర అభించడంకూడా అవసరమన్నారు. ధాన్య సేకరణకూడా రాష్ట్రాలపైనే జరగాలని సూచించారు.

శ్రీ శంకర్ ఇంకా యిలా అన్నారు:

1962-63 లో బియ్యం సేకరణ రెండు రెట్లుగా జరిగింది.

పంజాబ్‌లోను, మధ్యప్రదేశ్‌లోను నిర్బంధ సేకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోను చెన్నరాష్ట్రంలోను బిచ్చకంగా ఇచ్చినవారినుంచే తీసుకోవడం జరిగింది.

ఈ యేడు రైతులకు మరింత న్యాయం సమకూరడానికి, ముఖ్యంగా రవాణా సౌకర్యం లేని ప్రాంతాల రైతులకు ధాన్యసేకరణ కేంద్రాలు నెలకొల్పాలి. పరిమితమైన బియ్యం ధరలకు ధాన్యంధరలు సమగుణంగా వుండాలి. పర్తకుల దయా దాక్షిణ్యాలలో రైతులు వుండడాన్ని ఈ విధంగా నివారించాలి. బియ్యం నిల్వలు పెరగడానికి కూడా ఈ పద్ధతి చాలా సహాయపడుతుంది.

అవకాశాలువున్న ప్రాంతాలలో సహకార సంస్థలను ధాన్యం బియ్యంసేకరించే కేంద్రాలుగా కూడా వినియోగించాలి. ఈ కార్యభారం పూనే సహకార సంఘాలకు సదుపాయాలు విషయంలో కొంత ఔదార్యం చూపాలికూడా"

స్త్రీ ప్రయాణికుల ముందు చైనావారి అసభ్య ప్రవర్తన

నాడిష్కి స్టేషన్ సంఘటనపై సోవియట్ ప్రజల ఆగ్రహ వేశాలు

మాస్కో, సెప్టెంబర్ 12: సోవియట్ రష్యాలోకి నిషిద్ధ ప్రచురణలనుచాటుగా తేస్తూ పట్టుబడిన చైనావారు నాడిష్కి స్టేషన్‌లో ప్రయాణికులయిన స్త్రీలముందు 'పరమ అసభ్యంగా' ప్రవర్తించటం సోవియట్ ప్రజానీకానికి పట్టరాని ఆగ్రహావేశాలు కలిగించింది.

ప్రావ్దా: ఇజ్వెస్టియా మొదలైన ప్రముఖపత్రికలురెండురోజులుగా ఈ సంఘటన గురించి ప్రచురించుతున్న వార్తలూ విమర్శలూ చూస్తుంటే రాజకీయ లేదా సిద్ధాంత సంబంధమైన విభేదాలకంటే ఈ 'అసభ్య ప్రవర్తనే' ఉభయదేశాల సంబంధాలను ఎక్కువగా చెడగొట్టగలదని కూడా అనిపిస్తోంది.

'ఇజ్వెస్టియా' మామూలుగా వార్తల ప్రచురణలో ఎంతో నిగ్రహం, మెంకువా చూపుతూవుంటుంది. ఆటువంటి ఆ పత్రిక కూడా ఆ సంఘటన గురించి ఆ స్టేషన్లో కనవు వూడ్చే పనికత్తె తన కళ్ళవెంట జరిగినట్లుగా చెప్పిన వృత్తాంతాన్ని విపులంగా ప్రచురించింది. ఆ సంఘటన ప్రభుత్వానికీ, ప్రజలకూ ఎంత ఆగ్రహాన్ని కల్గించిందో ఇదే సూచిస్తోందని పరిశీలకులు తలుస్తున్నారు.

అది ముందుగా ఆలోచించుకొని చేసినదనీ, సిగ్గు బిడియమూలేని పనిఅనీ ఈ పత్రికలు పేర్కొంటున్నాయి.

చైనా నిర్మూలన కార్యక్రమం

చైనా అధిపతులు అక్కడి భారతీయుల పేర్లను తీసివేసి, వారికి 'చైనా పేర్ల'ను పెడుతున్నట్లు పెకింగ్ రేడియో ఈ మధ్య చేసిన ఒకప్రసారంవల్ల వెల్లడయి ది.

భారతదేశంలోని చైనీయులను నానా హింసలు పెడుతున్నారనీ, చైనాలోమాత్రం భారతీయులను ఇంకా జాతీయ కార్యక్రమాలలో పాల్గొనవిస్తున్నారనీ ఆ ప్రసారం సారాంశం. ఇందుకు ఒక ఉదాహరణ ఇస్తూ హోషియావో షెంగ్ అనే భారతీయుడు షాంఘైలో వున్నారడ, అతణ్ణి ఆస్పత్రిలో చేర్చవలసివస్తే అతనివద్ద 80 యువాన్లు లేనందున చైనీయ కార్మికులు ఆడబ్బు ఇచ్చారనీ ఆ రేడియో ప్రకటించింది.

దీనినిబట్టి చూస్తే చైనాలోని భారతీయులు ఎంతటి దుస్థితిలో, దురవస్థలో వున్నారో పూర్తిగా బోధపడుతోందని అక్కడి వ్యవహారాలను గమనిస్తున్నవారు తలుస్తున్నారు. ఆఖరికి అక్కడి భారతీయులకు స్వంతపేర్లు కూడా వుండటానికి వీలులేదన్న మాట.

తమ ఆధీనంలోని ప్రజలను స్వీయసంస్కృతికీ, జాతీయతా ప్రత్యేకతలకూ పూర్తిగా దూరంచేసి వేయటం చైనా కమ్యూనిస్టుల సిద్ధాంతాలలో ఒకటనీ, టిబెట్టులో వారి సిద్ధాంతాన్ని అమలులో పెడుతున్నారనీ పరిశీలకులు అంటున్నారు.

టిబెట్టులోకూడా చైనావారు స్థానికుల పేర్లను మార్చివేసి, చైనీయపేర్లు పెట్టారట. గ్రామాలకూ, పట్నాలకు అంతకుముందున్న పేర్లను తీసివేసి విముక్తపట్నం-1, విముక్తపట్నం-2 ఇట్లా సంఖ్యలు వేయసాగారట. వారి ఉద్దేశం టిబెట్టు అనేది స్మృతిలోకూడా లేకుండా చేసివేయటమేనని ఈ చర్యలు బుజువు చేస్తున్నాయనివరిశీలకుల భావం.

ఆరోగ్య వైద్యశాఖల విలీనం విరమణ

మద్రాస్, సెప్టెంబరు 12: వైద్యం ప్రజారోగ్యశాఖల విలీనము ప్రతిపాదనను విరమించాలని మద్రాసు ప్రభుత్వము నిశ్చయించింది.

అణ్వాస్త్ర పరీక్షా నిషేధ ఒప్పందం

సెనెట్‌కు కెనెడీహామీ

వాషింగ్టన్, సెప్టెంబరు 12: మాస్కోలో కుదుర్చుకున్న అణ్వాస్త్ర పరీక్షా పరిమిత నిషేధంవలన అమెరికా రక్షణకుగాని, అమెరికా మిత్రుల రక్షణకుగాని అణ్వాయుధాలను వాడరాదని ఎక్కడాలేదని, ఆటువంటి పరిస్థితి ఏర్పడితే ఆ ఆయుధాలను వాడటంలో తన అధికారానికి ఎటువంటి ప్రతిబంధకము ఈ ఒప్పందంవల్ల ఏర్పడ్డంలేదని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ కాంగ్రెస్ రాయికు సెనెట్ సభ సభ్యులకు వ్రాసిన ఒక ఉత్తరంలో పేర్కొన్నారు.

అమెరికా రక్షణకోసం సేనానులు చేసిన సూచనలు అమలు జరుపబడగలవని గూడా ఆయన హామీఇచ్చారు.

ఇట్టి హామీలతో శ్రీ కెనెడీ సెనెట్ సభ్యులైన శ్రీయుతులు మైన్‌మాన్స్‌ఫీల్డ్, ఎవరెట్ డర్క్‌సన్‌లకు ఈ ఉత్తరం వ్రాశారు.

అమెరికా సెనెట్‌లో ఈ ఇద్దరు ఉభయ రాజకీయ పక్షాలకు నాయకత్వ స్థానంలో వున్నారు. సెనెటర్ మాన్స్‌ఫీల్డ్ డెమాక్రాట్ సెనెటర్ డర్క్‌సన్ రిపబ్లికన్.

సమితిలో అమెరికా అధ్యక్షుని ప్రసంగం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 12: ఐక్యరాజ్యసమితి సర్వసభ్య ప్రతినిధి సమావేశంలో మాట్లాడ్డానికి అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నిశ్చయించుకున్నారని, బహుశా ఆయన సెప్టెంబరు 20 న ప్రసంగించవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

అయితే ఈ విషయంపై సమితిలోని అమెరికా ప్రతినిధివర్గం ఏ విధమైన వ్యాఖ్యానము చేయడంలేదు. విలేఖరులు ప్రశ్నించగా ఆ విషయంఅధ్యక్ష భవనంద గ్గర తేల్చుకోండి—అని మాత్రం జబాబు చెప్పారు.

MERCURY SPECIAL HB

మెర్క్యూరీ

అంటేనే మంచి రకం పెనిసిళ్లు

ఇంగ్లాండ్‌లో క్రోహినూర్ పెన్సిల్సు తయారుచేసే ఎల్. & సి హార్డ్‌ట్మత్ (గ్రేట్ బ్రిటన్) లిమిటెడ్ వారి సాంకేతిక సహాయంతో తయారుచేయువారు

ది మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ, 3, స్ప్రింగర్ వీధి, మద్రాసు-1.

MERCURY ARUNA

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 37.

APPLICATIONS are invited for undermentioned posts from Indian citizens; subjects of Sikkim and persons of Indian Origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Bhutan, subjects of Nepal and Tibetans who came over to India before 1.1.1962 with intention of permanently settling in India subject to issue of certificate of eligibility in their favour. Age as on 1.1.1963 must be within the prescribed limits. Age limits relaxable for Govt. servants except where otherwise specified. Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 9" x 4" indicating thereon name of post for which forms are required. Closing date of receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 nP (Rs. 1.87 nP for Scheduled Castes and Scheduled Tribes) 14th October, 1963 (28th October 1963 for applicants from abroad). In respect of Part 'A', Commission may remit genuinely indigent and bonafide displaced person's fee. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview

PART 'A'

1. One Archivist, National Archives of India. Post permanent, but appointment will be made on temporary basis. Post reserved for Scheduled Tribes candidate if such suitable candidate available; otherwise to be treated as unreserved. Pay:- Rs. 400—25—500—30—590—EB—30—800. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 30 years and below. Qualifications: Essential:- 1. At least a Second Class Master's or Three years Honours Degree in Persian of a recognised University. 2. Adequate knowledge of Modern Indian History.

2. One Publicity Officer in the All Indian Handicrafts Board, Ministry of Industry. Post permanent. Pay:- Rs. 700—40—1100—50 2—1250. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 45 years and below. Qualifications:- Essential:- 1. Degree of a recognised University. 2. About five years' journalistic| publicity|public relations experience under Government or in newspaper|news agency or in a publicity|public relations organisation of standing.

3. One Artist, Ministry of Finance. Post permanent but likely to become permanent eventually. Other things being equal, Scheduled Castes candidate will be preferred. Pay:- Rs. 400—25—500—30—800 (During trial period, pay will be in the scale of Rs. 250—10—290—15—380). Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 40 years and below. Qualifications: Essential:- 1. Degree or Diploma in Commercial Art from a recognised institution, or equivalent. 2. About three years' experience in line portraiture, line drawing of animals, views, buildings etc. from photos or from nature and in lettering.

4. One Assistant Research Officer, National Dairy Research Institute, Karnal. Post temporary but likely to continue for two years. Pay:- Rs. 350—25—500—30—590—EB —30—800 — EB—30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidate. Age:- 35 years & below. Qualifications: Essential:- (i) M.Sc. degree in Biochemistry or Microbiology or equivalent. (ii) About two years' research experience.

5. Three Stores Officers in the Defence Research and Development Organisation, Ministry of Defence. Posts temporary but likely to continue indefinitely. Pay:- Rs. 350—25—500—30—590 — EB—30—800. Higher initial pay to specially qualified and experienced candidates. Age:- 35 years and below. Qualifications: Essential:- (i) Degree of a recognised University. (ii) Training in indenting, purchase and maintenance of technical stores and in keeping of stores accounts. (iii) About three years' experience in responsible capacity in Government Department or in public body or in a private concern of repute.

6. One Assistant Research Officer (Earthquake Research), Central Water & Power Research Station, Poona. Post temporary but likely to be made permanent. Reserved for Scheduled Castes candidate if such suitable candidate available; otherwise treated as unreserved. Pay:- Rs. 350—25—500—30—590— EB—30—800— EB—30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidates

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ ద్వాదశి

1963 సం॥ సెప్టెంబరు 14 శనివారం శు॥ ద్వాదశి రా. 12 52; పుష్యమి ప. 3 14; వర్జ్యం లే. 4-22 ల బా॥ త్రయోదశి సెప్టెంబరు 15 ఆదివారం ఆ॥ త్రయోదశి రా 12 58; ఆశ్లేష ప. 3-52; శేష వర్జ్యం ప. 6-1 కు వర్జ్యం లె. 4 22 ల.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరకరి యప్పియవు. తన
వలెనులనకగు దా
నొరులకు నది సేయకుమీ!
పరాయణము: పరమార్థ సిద్ధములెల్లన్.
(సుభాషితము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ ద్వాదశి శనివారం

చక్కెర సమస్య

దేశంలో పంచదార కరవు ఏర్పడి ఆరు నెలలకుపైగా అయింది. గత ఐదేళ్ళలోనూ ఇలాంటి కరవుపరిస్థితి ఏర్పడటం ఇది రెండోసారి. కేంద్రప్రభుత్వ ఆహారశాఖ మాజీమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ జులై 12 న బొంబాయిలో మాట్లాడుతూ, పదీ వారాలలో చక్కెర కొంత తిరిభోతుందని హామీ ఇచ్చారు. అప్పుడే ఎనిమిదివారాలు గడిచి తొమ్మిదోవారం జరుగుతోంది. ఇంతవరకు చక్కెర ఇబ్బంది తీరే సూచనలేమీ కన్పించడం లేదు.

ఆహారశాఖ మాజీమంత్రి పాటిల్, ప్రస్తుతమంత్రి స్వరణ్ సింగ్‌లు దేశంలో పంచదార కరవేర్పడటానికి కారణం సరుకు లేకపోవడం కాదన్నారు. పంచదార ఉత్పత్తి నిరుడెంతో ఈ ఏడూ అంత ఉందన్నారు. ఆగస్టు 31 నాటికి చేతిలో ఉన్న నిల్వ 60,2000 టన్నులనీ, సెప్టెంబర్‌లో మరో 50 వేల టన్నులు ఉత్పత్తి అవుతుందని స్వరణ్ సింగ్ వెల్లడించారు. కాగా పంచదార దొరకకపోవడానికి కారణం కేవలం వర్తకులే నని ఆయన అన్నారు. పంచదారకు ప్రభుత్వం కంట్రోలు పెట్టింది; పంపిణీ ఫలానాపద్ధతుల్లో చేయాలని చెప్పింది; అక్రమంగా వ్యాపారం సాగించే వారిపై కఠినచర్యలు తీసుకుంటల మని హెచ్చరించింది. కొన్ని వందల మంది వర్తకులపై కేసులు పెట్టి చర్యతీసుకోవడం కూడా జరిగింది. అయినా పంచదార సరిగా లభ్యం కావడం లేదన్నా, బ్లాక్‌మార్కెట్ యథాప్రకారం సాగుతోందన్నా ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలు వ్యర్థమైనాయనే అర్థం.

పంచదార సవ్యంగా పంపిణీ అయ్యేట్లు ఇప్పుడు ఒక ఉపాయం ఆలోచిస్తున్నామనీ, పంచదార వ్యాపార వ్యవస్థలో కొన్ని మార్పులు చేయడమే ఆ ఉపాయమనీ మొన్న లోక్‌సభలో మాట్లాడుతూ శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. ప్రభుత్వం సంకల్పించిన మార్పులు పల్లధరలు పెంచాలనే వర్తకుల వ్యామోహం తగ్గుతుందని హామీ ఇచ్చారు. అయితే పంచదార వ్యాపార వ్యవస్థలో ప్రభుత్వం చేయదలచిన మార్పుల స్వభావం ఎటువంటిదో స్పష్టంగా వెల్లడి కానందున, పంచదార సవ్యంగా పంపిణీ కావడానికి, వర్తకుల అధిక లాభార్జన వ్యామోహం తగ్గడానికి, ఆ మార్పులు ఎంతవరకు తోడ్పడగలవో చెప్పలేం. ఏ మార్పులు జరిగినా అధిక లాభార్జన పరులకు, బ్లాక్ మార్కెటీర్లకు చక్కెర వ్యాపారంలో స్థానంలేకుండా చేసే ప్రధానమైన మార్పులైతేనే వాటివల్ల ప్రయోజనముంటుంది. చక్కెర టోకు, చిల్లరవ్యాపారాన్ని పూర్తిగా సహకార విక్రయసంఘాలు పరం చేస్తే కొంతమటుకు ఇది సాధ్యమవుతుంది. కాని, ఆహారధాన్యాల విక్రయానికని 400 కేంద్ర వినిమయ సహకార సంఘాలు, 4, 5 వేల చిల్లర సహకార సంఘాలు నెలకొల్పాలన్న ప్రణాళికా సంఘం, కేంద్ర ప్రభుత్వాల నిర్ణయం ఇంకా కాగితం మీదనుంచి కార్యాచరణలోకి రాకపోబట్టి, చక్కెర వ్యాపారాన్ని ఇటువంటి సంఘాలపరం చేయడం ఇంతలో జరిగే పని కాదు.

పోతే ఉత్పత్తి పెంచడం ద్వారానూ, అవసరం వచ్చినప్పుడు మార్కెట్‌లో గుప్పించడానికి తగినంతి నిల్వచేసి ఉంచడం ద్వారానూ పంచదారకు కొదువలేదన్న వాతావరణం సృష్టించడం ఒక్కటే మార్గం. అసలు ఈనాడీ పరిస్థితి ఏర్పడిందంటే ప్రభుత్వానిదే బాధ్యత కాని కేవలం వర్తకులను నిందించి లాభంలేదు. 1960-61 లో పంచదార ఉత్పత్తి 20 లక్షల టన్నులదాకా వచ్చినప్పుడు, పంపిణీ పద్ధతులు సరిగా లేక మార్కెట్ లో నిల్వలు చేరుకొనేసరికి 40 కోట్ల జనాభాకు 30 లక్షల టన్నులు చాలా ఎక్కువఅన్న అభిప్రాయంతో, పంచదార ఉత్పత్తిని 10% తగ్గించాలని, చెఱకు పండించే భూముల విస్తీర్ణం కుదించి, ఖండసారికి ఇతర పంటలకు మార్గాలని ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. ఆ ఉత్తర్వుల ఫలితంగా పంచదార ఉత్పత్తి పడిపోయే సరికి అందరికన్నా ముందు ప్రభుత్వమే, ఈ నేడు పంచదార చాలినంత ఉత్పత్తి కాలేదని, కావలసినంత దొరకదని లేనిపోని భయం కల్పించింది. మాజీమంత్రి పాటిల్ అనేక సందర్భాలలో పంచదార కొరతకు కారణం ఉత్పత్తి పడిపోవడమేనని రాష్ట్రాలు కోటాలు పెంచడానికి వీల్లేదని చెప్పారు; దీనికితోడు ప్రభుత్వంవద్ద మార్కెట్‌లో గుప్పించి ధరలు అదుపుచేయడానికి నిల్వ ఏమీ లేదనికూడా వెల్లడించారు. అటువంటప్పుడు వర్తకులు చేతిలోఉన్న సరకు దాచి బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారంటే, ఆశ్చర్యపడ్డానికేమున్నదీ? వచ్చేఏడు చక్కెర ఉత్పత్తి 33 లక్షల టన్నులకు పెంచాలని, 30 కోట్ల ఖర్చు పెట్టివచ్చే రెండేళ్లలో 5 లక్షల టన్నులు నిల్వచేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. చక్కెర ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలవల్ల ఖండసారి ధరలు పెరగకుండా, ఇతర ఆహార ధాన్యాల ఉత్పత్తి దెబ్బతినకుండా చూచుకోవాలి; ఉత్పత్తిపెరిగిమళ్లీ చక్కెరనిల్వలు పేరుకోకుండా కూడా జాగ్రత్త పడాలి. ఉత్పత్తి ఎంత ముఖ్యమో పంపిణీకూడా అంతే ముఖ్యం. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకోకుండా, ఇంతవరకూఅనుసరిస్తూ వచ్చిన విధానాన్ని మార్చుకోనడం, పంచదార విషయంలో పదేపదే క్లిష్ట పరిస్థితి ఏర్పడకుండా శాశ్వతమైన కట్టుదిట్టాలు చేసుకోనడం అవసరం.

పంజాబ్ శాసనసభలో సి. ఐ. డి. ల సమస్య

లిఖితానుమతి లేనిదే ప్రవేశం నిషేధిస్తూ సభాపతి ఉత్తరువు

చండీగఢ్, సెప్టెంబరు 12: పంజాబు శాసనసభలోకి తమ లిఖిత అనుమతిలేనిదే సి.ఐ.డి.లుఎవరూ రారాదని సభాపతి ప్రబోధ్‌చంద్ర నేడు నిషేధించారు.

సి. ఐ. డి.లకు ఇదివరలో ఇందుకు ఇచ్చిన అనుమతి పత్రాలను రద్దుచేయుస్తున్నట్లు కూడా శ్రీ ప్రబోధ్‌చంద్ర నేడు సభలో ప్రకటించారు.

మన కార్యాలయం వెలుపలకూడా నలుగురు సి. ఐ. డి.లు వుంచబడినారనీ, వారిపేర్లు కూడా తమకు తెలుసుననీ సభాపతి అన్నప్పుడు ప్రతిపక్షాలవారు 'సిగ్గు, సిగ్గు' అని కేకలు పెట్టారు.

ఈ విషయాన్ని గురించి తాము ముఖ్యమంత్రికి వ్రాశారనీ, దానికి నాలుగురోజుల్లో జవాబు వచ్చిందనీ, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌వచ్చి తమను కలుసుకోవాలని ముఖ్యమంత్రి అందులో తెలిపారనీ, కాని ఆ ఉద్యోగి ఇంతవరకూ రాలేదనీకూడా సభాపతి సభవారికి ఎరుకపరిచారు.

శాసనసభా భవనంలోనూ, వరండాలలోనూ ప్రేక్షకులు కూర్చునే స్థలాలలోనూ, శాసనసభ్యులు మసిచేసేటట్లు సి. ఐ. డి లు కనిపిస్తున్నారనీ, సభ్యులు కదలటానికీ మెదలటానికీకూడా వీలుండటంలేదనీ, ఇది సభ్యుల హక్కులకు భంగకరంగా వున్నదనీ మాజీసభాపతి జి. ఎస్. ఢిల్లాన్ నిన్న సభకు తెలిపి, ఈ విషయాన్ని హక్కుల సంఘం పరిశీలనకు పంపాలని ఒక ప్రతిపాదన చేశారు.

ఈ ప్రతిపాదన అల్పసంఖ్యాధిలో వచ్చినందున ఈవిషయమై తాము దేన్ని ఒక ప్రకటన చేస్తారని రాష్ట్రీయ వ్యవహారాలమంత్రి మోహన్‌లాల్ నిన్న అన్నారు. సభాపతికూడా, మంత్రిప్రకటన అనంతరం మన నిర్ణయం చెస్తామన్నారు.

ఇవ్వాళ శ్రీ మోహన్‌లాల్, ఈ విషయమే చేసిన ప్రకటనలో, చట్టంప్రకారక ప్రభుత్వంపై గల బాధ్యతలను నిర్వర్తించేందుకే సి. ఐ. డి. లను సభలో ఉంచటం జరుగుతోందన్నారు. ప్రభుత్వం సాధారణంగా ఆ బాధ్యతను వదులుకోజాలదని — అన్నారు. శాసనసభ్యుల నివాసాలవద్ద సి. ఐ. డి. లను వుంచుతున్నారనేది అబద్ధమన్నారు. సభా భవనంలో మాత్రమే భద్రత నిమిత్తం మామూలు దుస్తులలో వుండే సి. ఐ. డి. లను వుంచటం అవుతోందనీ, పూర్వపు సమావేశాలలో కూడా ఈ ఏర్పాట్లు వుంటూ వచ్చిందనీ అన్నారు. సభా భవనంలో భద్రతాబాధ్యతను ప్రభుత్వం వహించ సక్కర్లేదని సభాపతి, సభవారూ నిర్ణయిస్తే ప్రభుత్వం దానికి కట్టుబడి వుంటుందనికూడా అన్నారు.

విమర్శన సభాపతి మాత్రమేసిన ప్రకటన చాలా ఆశాభంగా కలిగించిందనీ, గత 15 ఏండ్లలో ఒక ప్రభుత్వసభ్యుని నుంచి ఇంతటి 'దౌర్భాగ్యప్రకటన' ప్రకటనను తాము ఎన్నడూ వినలేదనీ అన్నారు. భద్రతా ఏర్పాట్లు గురించి మంత్రి చెప్పడానికి తీవ్ర ఆక్షేపణ తెలుపుతున్నామనికూడా అన్నారు.

ఆటుపైనవే, పైన పేర్కొన్న నిర్ణయాల గురించి తెలిసి, హక్కుల ప్రతిపాదనను కూడా అనుమతిస్తున్నామన్నారు. హక్కుల సంఘం సభ్యులు సంకుచితపార్టీ రాజకీయాలూ-పార్టీ బాధ్యతలూ దూరంగావుంచి, నిష్పాక్షికంగా, నిరావేశంగా విషయాన్ని పరిశీలిస్తారని ఆశిస్తున్నామనికూడా అన్నారు.

పావలా అప్పుతో చిక్కుతీర్చుకున్న బక్షీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: "సమయానికి జేబులో డబ్బులులేవు. అందుకని ప్రక్కన కూర్చున్నతోటి సభ్యుని అడిగి పావలా బదులు తీసుకుని కాంగ్రెసు కార్యవర్గాన్ని సంధిగ్ధావస్థ నుంచి బయటపడేశారు." అని కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షీగులాం మహమద్ నేడు చెప్పేసరికి కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కాశ్మీరు వ్యవహారాల పరిశీలక బృందం సభ్యులు ఆశ్చర్యపడి, ఆనందించారు. జరిగిన కథ ఏమిటంటే బక్షీజీ రాజీనామా కార్యవర్గం రెండురోజుల సమావేశంలోను నిరాకరిస్తూనే వచ్చింది. ఆయన కాంగ్రెసు పార్టీసభ్యుడు కాకపోవడమే ఇందుకు కారణం. అయితే కామరాజ్ పథకం కాశ్మీరుకుకూడా వర్తిస్తుందని రోజూ గట్టిగా వాదిస్తూనే వచ్చారు. కార్యవర్గానికి ఎటూ పాలుపోలేదు. వెంటనే ఆయన పావలా సభ్యుడుగా చేరదలిచారు. ఆ సమయానికి ఆయన వద్ద డబ్బులేదు. అందుకని లోటి సభ్యునివద్ద అప్పుతీసుకుని చిక్కు సమస్యను పరిష్కారం చేశారు.

ఒరిస్సా కాంగ్రెసు అవసర సమావేశం

60 మంది సభ్యుల తాఖీదు

భువనేశ్వర్, సెప్టెంబర్ 11: ఒరిస్సా కాంగ్రెసుపార్టీ అవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ, శాసనసభ కాంగ్రెసు పక్షం సభ్యులు 60 మంది కిస్సాగా పార్టీ నాయకుడైన శ్రీ బిజూ పట్నాయక్‌కు నోటీసు ఇచ్చారు.

కామరాజు పథకంప్రకారం కాంగ్రెసు పదవులకు సంబంధించిన పనిని చేపట్టే నిమిత్తము శ్రీ పట్నాయక్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వడంవల్ల ఖాళీఅయే పార్టీ నాయకుని పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక జరుగదని శ్రీ సురేంద్రనాథ్ పట్నాయక్ ఇటీవల ప్రకటించారు. ఈ ప్రకటనవల్ల ఏర్పడే పరిస్థితిని పరిశీలించేందుకే పార్టీ అవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైనది.

పార్టీ నాయకుని ఎన్నికకు పోటీ జరిగితే, పార్టీలో జక్కల అనే కామరాజు పథకం స్థోయమే విఫలమవుతుందని నోటీసులో పేర్కొనబడింది. స్వ. వి.

మైసూరు మంత్రి వర్గ సభ్యులు

శ్రీ నెహ్రూ లేఖ

బెంగుళూరు, సెప్టెంబర్ 12: మైసూరు మంత్రివర్గ సభ్యుల సంఖ్యను కామరాజ్ పథకం మూలసూత్రాలకు అనుగుణంగా సాధ్యమైనంతవరకు తగ్గించాలని ప్రధాని శ్రీ నెహ్రూ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది. ఇప్పటిమంత్రి వర్గంలో 15 మంది మంత్రులు, 10 మంది డిప్యూటీమంత్రులు, ఇద్దరు పార్లమెంటరీ కార్యదర్శులు ఉన్నారు. వీరిని ఎనిమిది మంత్రులు, నలుగురు డిప్యూటీమంత్రులుగా తగ్గిస్తారని, ముఖ్యమంత్రి త్వరలో ఒక నిర్ణయానికి రాగలరని తెలుస్తున్నది. (స్వ. వి.)

కాంగ్రెసును పటిష్టం చేయడానికి సూచనలు

ప్రదేశ్ కాంగ్రెస్‌కు ఉపసంఘం నివేదిక

హైదరాబాద్, సెప్టెంబర్ 12: కాంగ్రెసు సంస్థను పటిష్టము చేయుటకు సూచనలు చేసేనిమిత్తము ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం నియమించిన ఉపసంఘం గత సమావేశంలో తమ నివేదికను ఖరారుచేశారు. ఈ నివేదికను ప్రదేశ్‌కాంగ్రెసు కార్యవర్గ సమావేశము ముందు వుంచుతారు.

ఉపసంఘం నివేదిక ననుసరించి పి. సి. సి. డి. సి. సి., సమితికాంగ్రెసుసంఘాల అధ్యక్షులు ఎన్నిక గ్రామకాంగ్రెసుసంఘాల అధ్యక్షులు క్రియాశీలక సభ్యులే ప్రత్యక్షముగా జరుగుతుంది. ప్రాథమిక సభ్యులు (గ్రామకాంగ్రెసు అధ్యక్షులు ఎన్నుకుంటారు) విషయ కాంగ్రెసుసంఘాల అధ్యక్షులు ఆయాకార్యనిర్వహణ సంఘాలను ఏర్పాటుచేసుకుంటారు.

వివిధసంఘాల సర్వసభ్యులందరి తరఫున వుంటుంది:

పంచాయతీ కాంగ్రెసు సంఘం: కాంగ్రెసువాదులైన గ్రామపంచాయతీ అధ్యక్షులు, గ్రామకాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, అనుబంధసంస్థల అధ్యక్షులు.

జిల్లా కాంగ్రెసుసంఘం: సమితి కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, సమితుల్లోని కాంగ్రెసుపార్టీ నాయకులు, అనుబంధసంస్థలకు అధ్యక్షులుగావున్న కాంగ్రెసువాదులు, శాసనసభ్యులు, లెజిస్లేచర్ కౌన్సిల్ సభ్యులు, పార్లమెంటు సభ్యులు.

ప్రదేశ్ కాంగ్రెసుసంఘం: జిల్లా కాంగ్రెసు సంఘాలఅధ్యక్షులు, పరిషత్ కాంగ్రెసుపార్టీ నాయకులు, రాష్ట్రస్థాయి అనుబంధసంస్థల అధ్యక్షులు, శాసనసభా కాంగ్రెసుపక్ష ప్రతినిధులు.

క్రియాశీలక సభ్యులుగానివారు సంస్థలో గాని, పదవులలోగాని పనిలో వుండుటకు వీలులేదు. వారు సంవత్సరానికి రు 12 లు చెల్లించి, రాజకీయశిక్షణ శిబిరంలో శిక్షణ పొందుటకు, పార్టీటికెట్ పొందివుండాలి. సోషలిజము, ప్రజాస్వామ్యంలో విశ్వాసములేని వుండారి. ఏదో ఒక సంస్థతో అనుబంధము కలిగి వుండారి. పార్టీకి నిధి సమాలుచేయాలి.

జిల్లా, ప్రదేశ్‌స్థాయిలో పడ పోటీ (స్క్రూటిని) సంఘం ఒకటి వుండాలి. శాసనసభకు, పార్లమెంటుకు అభ్యర్థులను ఎంచే నిమిత్తము డి. సి. సి. పి. సి. సి.స్థాయిలో ఎన్నిక సంఘాలు. సమితి స్థాయిలో గ్రామపంచాయతీ అభ్యర్థులను సభ్యులను ఎంచుటకు మరొక సంఘము వుండాలని, పంచాయతీ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై జరగాలని కూడా ఉపసంఘం వారు సూచించారు.

ధర్మల్ కేంద్రాల సామగ్రిధరలనిర్ణయం

త్వరలో రష్యన్ నిపుణుల రాక

మాస్కో, సెప్టెంబరు 12: తృతీయ ప్రణాళికలలో నెలకొల్పే ధర్మల్ విద్యుత్ కేంద్రాలకు దిగుమతి చేసుకోవలసిన రష్యన్ సామగ్రి ధరలు నిర్ణయించే నిమిత్తం రష్యన్ నిపుణుల బృందం ఒకటి త్వరలో ఇక్కడకు రానుంది.

శ్రీ భగవత్ ఝా ఆజాద్ ప్రభృతులు ప్రశ్నించు సమాధానమిస్తూ కేంద్ర ఇంధనశక్తి మంత్రి శ్రీ కె. ఎల్. రావు రష్యాలో పాటించిన చర్యలు ఆధారంగా అయినవని, భారతదేశ పంపిణీసామగ్రి ప్రభుత్వరంగ సంస్థలు తయారుచేస్తాయని ఆయన చెప్పారు. ఈ సామగ్రి ధరలూ నివేదికలు (నైవేలి, కొచ్చి పట్టణం, కేంద్రాలు విషయంలో) తెలిపారు. నెలలోపలలో సామగ్రి ధరనిర్ణయం జరుగుతుందన్నారు. తృతీయ ప్రణాళికలో 150 మె. వా. శక్తిగల కేంద్రాలు నెలకొల్పబడగలవు. మిగతా 100 మె. వా. చతుర్థ ప్రణాళికలో ఏర్పాటు కాగలవు.

రాష్ట్రం అంతటా ఖాదీ డిపోలు

జిమ్మారెడ్డి వెల్లడి

హైదరాబాదు, సెప్టెంబరు 12: ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ మండలివారు రాష్ట్రంలోనంతటా ఖాదీ డిపోలను నెలకొల్పడానికి ఆలోచిస్తున్నట్లు ఆ మండలి అధ్యక్షుడు శ్రీ రిమ్మారెడ్డి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ రిమ్మారెడ్డి ఈ మండలికి అధ్యక్షులయి ఒక సంవత్సరం కాబోతున్నది. అందుకు ముందు రాష్ట్రంలో 50 ఖాదీ డిపోలు మాత్రమే వున్నాయి. భవిష్యత్తులో వీటి సంఖ్య 8వ దాకా పెరుగుతుంది. ఈ సంవత్సరంలోగా వీటి 55 డిపోలు ప్రారంభం కావచ్చునట్లు ఆయన ఈ సందర్భంలో వెల్లడి చేశారు.

ఆర్థికాభివృద్ధి కృషి - 3:

గ్రామీణాభివృద్ధి; వ్యక్తి స్వేచ్ఛ

ఆర్థికాభివృద్ధి రంగంలో కలిగిన అనుభవానుబట్టి జాతీయ ప్రణాళికలు ముఖ్యమనీ, ఈ ప్రణాళికల లక్ష్యాలు నెరవేరటానికి విస్తృత వ్యవసాయ రంగం ఆధారపడదగినదనీ తేలింది.

అయితే సాధారణ అనుభవంవల్ల తేలిన మరి రెండు అంశాలను కూడా జాగ్రత్త ప్రణాళికలు అలక్ష్యం చేయటానికి వీలేదు. అవేమిటంటే: అభివృద్ధి కృషిలో గ్రామీణాభివృద్ధినిగాని, వ్యక్తి స్వేచ్ఛనుగాని లక్ష్యం చేయ కూడదు.

నేటి ప్రపంచంలో అనేక పర్యవసాన దేశాల అభివృద్ధి పనుల రేటునుబట్టే గణాంక పివరా లున్నవి. అయితే ఈ అభివృద్ధి ఫలితాలలో హెచ్చు భాగం నగరాలలో, పారిశ్రామిక రంగంలోనూ మాత్రమే ఉండిపోతున్నవి. వ్యవసాయం, గ్రామీణ ప్రాంతాలు మాత్రం వెనకబడి ఉంటున్నవి.

ఇట్లా అభివృద్ధి ఫలితాలు పరిమిత పరిధిలో ఉండక, వర్తమాన దేశాలలోని ప్రజలు యావన్మందికి లభించేలాగా చూడటం కర్తవ్యం. ఇదంటే పని చేస్తున్న వారందరి ధర్మం. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఆ దేశ జనాభాలో బక్కచిక్కిఉన్న ప్రజలపట్ల మన విధ్యుక్త ధర్మం మాత్రమే కాదు. సమాజం మొత్తంగా హెచ్చు స్థాయిలో అభివృద్ధితో పురోగమిస్తూ ఉండేలాగా చేయటానికి ఇదొక ముఖ్య అవసరం కూడా. ముఖ్యంగా పారిశ్రామిక రంగాభివృద్ధికి మరింత అవసరం.

అభివృద్ధి కృషి తొలి దశలలో వ్యవసాయ రంగం విధిగా నిర్వహించిన తీరవలసిన మూడు ప్రధాన భూమిక లున్నవి. పెరుగుతున్న జనాభాకు సరిపోయినంత ఆహారం పండించుకోగలగాంనె విషయం వేరే చెప్పనక్కరలేదు.

శ్రీ రాస్టా అమెరికా విదేశాంగ శాఖలో విధాన రచనా మండలి అధ్యక్షులు. ఇదివరలో విశ్వ విద్యాలయ అధ్యాపకులుగా పని చేశారు. ప్రొఫెసర్ కెనెడీ ముఖ్య సంపాదకర్లలో ఒకరు. అర్థికాభివృద్ధి కృషి, అందులో సమస్యలు గురించి శ్రీ రాస్టా వ్రాస్తున్న మూడువ్యాసాలలో ఇది చివరిది. సం.]

అయితే ఇదంతా ఒక్కటే పని కాదు. ఆధునిక పరిశ్రమలు, వ్యవసాయం, పట్టణాలు, పల్లెటూళ్లు, ఇవన్నీ ఒకదానికొకటి సంబంధించి ఉన్నవి. ఒకదాని అభివృద్ధి మరొకదాని అభివృద్ధికి దోహదపడేలా చేయటం ఒక ముఖ్య అవసరం. ఇదంతా ఒక్కసారి చేయటానికి వీలుకాదు. ఒక్కొక్క పనిని ఒక్కొక్క సమయంలో చేయటం అవసరమవుతుంది. ఇదంతా ఒక్కసారి చేయటానికి ప్రయత్నించటం ఒక్కటే క

ఏస్కేటన్లు లబియ్యైనా రవాణా చేయడానికి సిద్ధం

విజయవాడ డివిజన్‌లో వాగనుల కొరతనే ఫిర్యాదుకు అవకాశంలేదు: శ్రీచోప్రాప్రకటన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

విజయవాడ, సెప్టెంబర్ 11 : విజయవాడ డివిజన్‌లో ఏ స్టేషన్‌లోనూ వాగనుల గురించి ఫిర్యాదుచేసే అవకాశంలేదు. ఏ స్టేషన్ నుంచైనా ఎన్ని టన్నుల బియ్యాన్నైనా రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్నాము అని విజయవాడ డివిజనల్ రైల్వే సూపరింటెండెంటు శ్రీ ఆర్. చోప్రా నిన్న రైసు మిల్లర్లకు నుద్దేశించి చెప్పారు.

సానికి రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూ, విజయవాడ డివిజనులో నేడు వాగనుల కొరత లేదనీ, రాష్ట్రంనుంచి బియ్యం, సిమెంటు మున్నగు వాటిని పూర్తిగా ఎగుమతి చేసే స్థితిలో తమశాఖ ఉన్నదని శ్రీ చోప్రా తెలియజేశారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ పి. జి. షెన్‌బాగ్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. వి. రాఘవరావు శ్రీ చోప్రాను పరిచయం చేశారు.

శ్రీ చోప్రా ఈ డివిజన్‌లోని అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ఇంకా విజయవాడస్టేషనును,మార్షల్ యార్డ్‌ను అభివృద్ధి పరచవలసి ఉన్నదన్నారు. గోదావరిపై రెండవ వంతెన నిర్మాణం పూర్తి కావడంతో, నాలుగవ ప్రణాళిక, ఆఖరుకు ఈ డివిజనునుండి రోజుకు నాలుగువేల వాగనులు సంపే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

వాగనులు గరంలో కొరతగా ఉన్నమాట వాస్తవమేనంటూ, ఇప్పుడు ఏ స్టేషనులోనూ వాగనులను గురించి ఫిర్యాదుచేసే అవకాశం లేదనీ, ఏ స్టేషనునుంచి ఎంత బియ్యాన్నియినా రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు రైస్‌మిల్లర్లకు నుద్దేశించి చెప్పారు.

ఈ డివిజన్‌లో 30 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారంటూ, దేశంలోపాటు వీరు కూడ తమ పనిలో ముందంజవేయవలసి ఉన్నదన్నారు.

రోటరీ క్లబ్‌కు స్టేషన్ సలహాసంఘంలో ప్రాతినిధ్యం ఇస్తామంటూ, టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసేవారిని నిరోధించడంలో తోడ్పడవలసినదని కోరారు.

విజయవాడ-గుంటూరు మధ్య ఎక్స్‌ప్రెస్‌రైళ్లు

గుంటూరు, విజయవాడల మధ్య ఉదయం సాయంకాలం ఒక్కొక్కటి వంతున ఎక్స్‌ప్రెస్ రైలును నడిపించాలన్న శ్రీ రాఘవరావు సూచనకు సమాధానమిస్తూ, ఈ స్టేషనుల మధ్య బ్రాడ్‌గేజుగా మీటర్‌గేజ్‌ను మార్చేవని ఈ ఏడాది ఆఖరుకు పూర్తి కావచ్చునని, అప్పుడు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపగలమని చెప్పారు.

విజయవాడ స్టేషనును ఎంక్వయిరీ ఆఫీసులో రైళ్ల రాకపోకను గురించి సరియైన సైము ఇవ్వడం లేదనీ, కనీసం దీనివలనైనా సరిచేయాలనీ, శ్రీ గోపాల్ తెలిపారు. ఈ విషయం తప్పక సరిదిద్దుతానని శ్రీ చోప్రా హామీ ఇచ్చారు.

మరొకరి ప్రశ్నకు జవాబు ఇస్తూ, ఈ పట్టణ స్టేషనులో క్లాక్‌టవర్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని తెలిపారు.

ఓవర్‌బ్రిడ్జీలను నిర్మించడానికి రైల్వే శాఖ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నదనీ, కాని ఎప్రోచ్ రోడ్స్‌ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదనీ కూడా ఆయన అన్నారు.

డాక్టర్ చాగంటి సూర్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ 11-వ తేదీన మద్రాసు గవర్నర్ శ్రీ మేధినీ రాజభవనంలో కలుసుకొని మాట్లాడారు. ప్రక్కన వున్నవారు శ్రీమతి బౌల్స్.

రాజధాని వార్తలు

ఆర్.బి.వి.ఆర్.ఆర్. కళాశాల విద్యార్థి సమితి

ప్రభుత్వ ప్రధానకార్యదర్శిచే ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. పాయి ఇటీవల ఆర్. బి. వి. ఆర్. ఆర్ స్త్రీల కళాశాల విద్యార్థినీ సమితిని ప్రారంభిస్తూ కష్టార్జితమైన స్వాతంత్ర్యమును నుదరిపోతున్న సమయంలో చైనావారి దురాక్రమణ వచ్చిందని, అందువలన మనలోని మత్తు తొలగిందని అన్నారు.

దురాక్రమణ వలన ప్రజలలో పెద నూర్పు కలిగిందని ఐకమత్యము, దేశం కోసం త్యాగము చేయాలనే భావాలు ప్రజలలో నాటుకున్నాయనీ ఆయన అన్నారు.

ప్రారంభములో కళాశాల యూనియన్ అధ్యక్షురాలు కుమారి ఖమరున్నిసా స్వాగతము చెప్పారు. కార్యదర్శి కుమారి బైజత్ హుస్సేన్ వందన సమర్పణ చేశారు.

సినిమా టిక్కట్ల బ్లాక్‌మార్కెట్టు

6 గురికి శిక్ష

హైదరాబాదు, సెప్టెంబరు 10 :— శ్రీ ప్రేమ్ ఇదర్‌సింగ్ అనే ఒక కాలేజీ విద్యార్థి, మరో 5 గురు కలిసి సినిమా టిక్కట్లు బ్లాక్‌మార్కెట్ చేసిన నేరానికిగాను నిన్న లంగర్ హౌస్ మేజస్ట్రేటు వారిని నివారించి నగరపోలీసు చట్టం 76 (ఎ) సెక్షన్ క్రింద శిక్షలుగా నిర్ణయించి జరిమానా విధించారు.

ఈ లర్నరు శిక్షలు లిబర్టీ టాకీస్ వద్ద ఈ రకం బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్ని సాగించారు. వీరు ఈ వ్యాపారం చేస్తూవుండగా సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శేషయ్య వారిని పట్టుకున్నారు. తర్వాత వారి మేజస్ట్రేటు ముందు హాజరుపరిచారు.

మేజస్ట్రేటు ఈ నేరస్తులలో కాలేజీ విద్యార్థికి రు 20 లు, రు. 10 మొదలు 15 లు వరకు విధించారు.

కాంగ్రెసు సంస్థ పునర్నిర్మాణం

ఆర్థికమంత్రి బ్రహ్మానంద రెడ్డి సూచనలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10: కాంగ్రెసులో భూమికపు సభ్యత్వాన్ని తగ్గించి పుత్సాహంతో పార్టీలోని విశ్వాసమువుంచి పని చేసేవారు హెచ్చుగా చేరడానికి మార్గాన్వేషణ చేయాలని నిర్మాణ కార్యక్రమంతో విశ్వాసమువున్నవారు వచ్చేట్లు చూడాలని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసును పటిష్ఠము చేయడానికి నియమించిన ఉప సంఘంలో ఆర్థిక మంత్రి కూడా ఒక సభ్యులై ఉన్నారు. ప్రాథమిక సభ్యత్వ ప్రాధాన్యమువలన కొన్ని అవాంఛనీయమైన పద్ధతులు వారిని చేర్పించడములో వచ్చినవనీ, వాటిని వారించి అది నుంచివున్న ప్రాథమిక సభ్యత్వాన్ని ఉంచడము అవసరమనీ శ్రీ రెడ్డి అన్నారు.

250 మంది క్రియాశీలక సభ్యులు ఉంటేగాని ఒక గ్రామ సంఘము ఉండరాదన్న, ఒక్కొక్క క్రియాశీలక సభ్యుడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితో గూడా ముగ్గురు అధ్యక్షులను ఎన్నుకునే ప్రతిపాదన ఒకటి ఉన్నదనీ, ఇందువలన ప్రజలలో సంస్థకు హెచ్చు సంబంధము ఏర్పడగలదనీ ఆశించబడుతోందనీ, కాంగ్రెసును పటిష్ఠము చేసే ప్రతిపాదనలు ప్రతి రాష్ట్ర సంఘము కేంద్ర సంఘము పరిశీలన చేస్తున్నదనీ, అన్ని రాష్ట్రాలనుంచి వచ్చే ప్రతిపాదనలు కేంద్రములో పరిశీలించబడి ఉత్తమోత్తమమైన వ్యవస్థ నిర్మాణానికి కృషి జరుగగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

సాందీపని సాధనాలయ ప్రదర్శనం

చిన్నయానంద సేవాప్రశంస

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు క్రమశిక్షణకు పథకాష్ఠ అయిన ఆధ్యాత్మిక విద్యతో సాధారణ విద్య మేళవింపు మంచిదని అన్నారు. మనస్సును, హృదయాన్ని ఏకముచేసే సిద్ధాంతాలు హిందూ మతములో ఉన్నాయని చెప్పారు.

శ్రీ రాజు నిన్న సాయంత్రము ప్రదర్శనం కన్నట్లో 'సాందీపని సాధనాలయ' బొంబాయికి చెందిన ప్రదర్శనము ప్రారంభించారు. ఈ ఆలయమును స్వామి చిన్నయానంద స్థాపించారు.

ఆధ్యాత్మిక స్థాయిలో జాతీయ సమైకృతకు స్వామీజీ చేస్తున్న సేవను మంత్రి ప్రశంసించారు.

నెమళ్ళ సంరక్షణ

హైదరాబాద్, సెప్టెంబరు 12 : భారత ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలకులకు భారతదేశపు జాతీపక్షి అయిన నెమలి వక్షులను నాశనం చేయుంచకుండా రక్షించవలసిన ఆవశ్యకతను గూర్చి వ్రాత పూర్వకంగా తెలియజేసినట్టు తెలుస్తున్నది.

అందిన సమాచారాన్నిబట్టి ఇంచుమించు అన్ని రాష్ట్రాలలోనూ నెమలి వక్షులను తుపాకి దాటులనుండ సంరక్షించడం జరిగింది. ఇంకా నెమళ్లను సంరక్షించే ప్రయత్నాలు జరగని రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతాలూ ఏమైనా ఉన్నట్లయితే, వారు వెంటనే యీ విషయంలో తగు చర్య తీసుకోవలసిందిగా తెలియజేయడమైనది.

గొట్టిపాటి బ్రహ్మయ్య

హైదరాబాదు, సెప్టెంబరు 11: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సెప్టెంబరు 13 సాయంత్రము ఇక్కడినుంచి బయలుదేరి 14 వ తేదీన జిన్నూరులో జరుగుతున్న కీ. శే. అల్లూరి సత్యనారాయణరాజు కర్మకు హాజరవుతున్నారు.

16 వ తేదీన కాకినాడలో జరుగుతున్న కీర్తిశేషులు మల్లిపూడి పల్లంరాజు సంవత్సరీకములకుగూడా ఆయన హాజరవుతారు.

శ్రీశైలం దేవాలయం ఉద్ధరణ

ఉన్నతాధికార సంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : శ్రీశైలంలో జీర్ణోద్ధరణ కార్యక్రమములో ప్రభుత్వానికి సలహా ఇచ్చి, ముందు చేసుకలు నిర్ణయించడానికి రాష్ట్ర ప్రభుత్వము ఒక ఉన్నతాధికారి సంఘాన్ని నియమించినది. ఇందులో ప్రభుత్వ భవనాల ప్రధాన ఇంజనీరు శ్రీ సి. కృష్ణారెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య శ్రీశైలం ప్రాజక్టు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వానిరెడ్డి సూర్యనారాయణ, ఒక ఆగమ శాస్త్రవేత్త ఉన్నారు. ఆగమశాస్త్రవేత్తనుకమిషనరునియమిస్తారు. వీరుగాకటౌన్ ప్లానింగ్ జాయింటు డైరెక్టరు శ్రీ వెంకట రమణారెడ్డి గూడా ఈ సంఘంలో ఉన్నారు. శ్రీశైలంలో జరుగవలసిన పనులు పెద్దవి ఉన్నవి గనుక ఇటువంటి ఉన్నతాధికార సంఘం అవసరమని ప్రభుత్వము భావించినది.

ఇదే పద్ధతిపై భద్రాచలమునకు గూడా ఒక సంఘాన్ని వేయాలని ప్రభుత్వము వారు యోచిస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది.

అహోబిల దేవాలయం పునరుద్ధరణ

రు 20 లక్షలు వసూలు చేయాలని నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 10: అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఉద్ధరణకు 20 లక్షల రూపాయలు వసూలు చేయాలని జీర్ణోద్ధరణ సంఘం వారు నిన్న నిర్ణయించారు. శ్రీ అహోబిల మఠాధిపతుల సమక్షాన ఈ జీర్ణోద్ధరణ నిధికై రు 20 వేలు నిన్న వాగనము చేయబడింది.

ఉద్ధరణ సంఘ సభ్యులుగా ఆర్థిక మంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి, ప్రచార శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రణాళికా మంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి, రాజా వన్నాలాల్ పిట్టీ గార్లను చేరుకోవడానికి నిన్న ఉద్ధరణ సంఘం నిర్ణయించింది. దేవాలయ శాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షులుగా కార్యవర్గ మొకటి నియమించబడినది. ఉద్ధరణ సంఘం కార్యదర్శి, కోశాధికారిగా శ్రీ పైడి లక్ష్మయ్యను ఉద్ధరణ సంఘం వారు నియమించారు.

గ్రీస్‌లాండ్సులో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టరు బూర్సు రామకృష్ణరావు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి, శ్రీ బి. పి. శేషరెడ్డి ప్రభృతులు హాజరైనారు.

దుకాణాల చట్టం ఏకీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 12: దుకాణాల సంస్థల ఆంధ్ర తెలంగాణా చట్టాల ఏకీకరణ బిల్లు ముసాయిదా కేంద్రప్రభుత్వ ఆమోదానికి పంపినామనీ, అది తిరిగి రావడముతోటే శాసనసభ ఎదుట వుంచగలమని కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి చెప్పారు.

ఆంధ్రలో దుకాణాలు కార్మికుల సంబంధాలు సంతృప్తికరముగా వున్నవనీ అదేధోరణి ఇముందుగూడా వుండగలదని అనిపిస్తున్నామని మంత్రి అన్నారు.

సాంఘిక సేవా మహాసభ కార్యవర్గం

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : భారత సాంఘిక సేవా మహాసభ ఆంధ్రప్రదేశ్ శాఖ కార్యవర్గము సమావేశమై శ్రీ జాన్సీ వర్మన్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శ్రీ ఎ. హెచ్. వేంకటరావు (కోశాధికారి) శ్రీమతి నుందర్ కౌరీ, డా. ఎల్. డి. ఖత్రి (సహాయ కార్యదర్శులు), శ్రీ మహమ్మద్ సుల్తాన్, శ్రీ వి. జి. పనాల్కర్ (హైదరాబాద్, సికింద్రాబాద్ వార్డుల కన్వీనర్లు)గా ఎన్నికైనారు. కార్యవర్గ సమావేశానికి అధ్యక్ష మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

నికోసియా సమావేశంలో చైనా పరాభవ పరంపర

సరిహద్దు తగాదాపై భారత్ వైఖరికి పలుదేశాల మద్దతు

నికోసియా (సైప్రస్), సెప్టెంబరు 12 : ఆఫ్రో ఆసియా సంఘీభావసంస్థ కార్యవర్గ సమావేశంలో నిన్న సోవియట్ యూనియన్, లెబనాన్, ఐక్య అరబ్బు రిపబ్లిక్కు, జాతీయ దక్షిణాఫ్రికా ప్రతినిధులు చైనా-భారత్ సరిహద్దు తగాదాను ప్రస్తావించి, కొలంబో ప్రతిపాదనలను, భారతదేశ వైఖరిని సమర్థిస్తూ ప్రసంగించారు. పాకిస్తాన్, శ్రీలంక ప్రతినిధులు భారతదేశంపై లేనిపోని అభాండాలు వేస్తూ మాట్లాడారు.

సోవియట్ ప్రధాన ప్రతినిధి మీర్జాతోర్సోన్ జారీ ఇట్లా అన్నారు : ఆఫ్రో ఆసియాదేశాల మధ్య సరిహద్దు సమస్యల్ని స్నేహపూర్వకంగా, శాంతియుత సంప్రతింపులద్వారా పరిష్కారం కావాలి. భారత్ చైనా సరిహద్దు తగాదాకూడా అదేధోరణి పరిష్కారంకావాలి. ఈ సందర్భంలో రష్యా కొలంబో ప్రతిపాదనను పూర్తిగా బలపరుస్తున్నది. సరిహద్దు వివాదం పరిష్కారానికి బలప్రయోగం సబబా? మరో మాటకుటువంటి సంఘర్షణలు సంభవిస్తే సామ్రాజ్యవాదులు వాటిని స్వప్రయోజనానికి ఉపయోగించుకొనటానికి ప్రయత్నిస్తారు.

లెబనాన్ ప్రతినిధి వీకీబ్ జాబర్ ఇట్లా అన్నారు: భారతదేశం చైనా దండయాత్ర ముప్పుకు గురికావటం మాకు చాలా ఆందోళన కలిగించింది. వారి తగాదా శాంతియుతంగా పరిష్కారం కావాలనీ, కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా రెండు దేశాలూ పంచ్రతింపులు ప్రారంభించాలనీ మేము గట్టిగాకోరుతున్నాము.

ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రతినిధి డాక్టర్ మహమ్మదీ ఆలం ఇట్లా అన్నారు: శాంతిమీద ప్రేమతోనే మాదేశం భారత్ చైనాలమధ్య మధ్యవర్తిగా వ్యవహరించింది. ఆ రెండుదేశాల మధ్యా ప్రస్తుతమున్న అసఖ్యతపోయి సఖ్యత ఏర్పడాలనీ, కొలంబో ప్రతిపాదనలను అమలు జరపటానికి అవి తగువర్యలు తీసుకోవాలనీ మేము కోరుతున్నాము.

ఉద్యమానికే దెబ్బ

దక్షిణాఫ్రికా జాతీయ నాయకుడు టి. మకెవానీ ఇట్లా అన్నారు : భారతదేశం చైనావంటి సభ్యుల మధ్య లగాడాలు వచ్చినప్పుడు సాటివారు పరిష్కారానికి ప్రయత్నింపవలే, తగాదాపడేవారు ఆ ప్రయత్నాలకు కలిసి రాకపోవటంవల్ల ఈ సంఘీభావ ఉద్యమమే దెబ్బతింటోంది. కొలంబో ప్రతిపాదనలను భారతదేశం ఆమోదించింది. అయినా చైనా దాన్ని ఆమోదించక పోవటం, పైగా వాటికి వేరే అన్వయం చెప్పటం శోచనీయం.

విమర్శలకు జవాబిచ్చేందుకు చైనాకు అనుమతి నిరాకృతి

అనంతరం చైనాప్రతినిధి ఈ విషయంలో మదేశపు వైఖరిపై వచ్చిన విమర్శలకు జవాబు ఇవ్వటానికి అనుమతికోరగా కార్యవర్గం అధ్యక్షుడు నిరాకరించారు.

చైనా ప్రతినిధికి లెబనాన్ ప్రతినిధికి వాగ్వాదాలు జరిగాయి. దరిమిలా చైనాప్రతినిధివర్గం ఒక ప్రకటన చేస్తూ భారత్ బేనబ్బెనకోరికలు కోరుతున్నదనీ, బేషరతుగా సంప్రతింపులకు రాకపోతున్నదనీ అందులో పేర్కొన్నారు.

చైనా ప్రతినిధి ధూర్తవర్తనం

తీర్మాన రచనాసంఘ సమావేశంలో లెబనాన్ ప్రతినిధి, కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా సరిహద్దు తగాదాపై సంప్రతింపులు ప్రారంభించవలసిందని భారత్ చైనాలను కోరే ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

చైనా ప్రతినిధి అల్జీహోస్ గ్రుడ్డె ఎయ్ అనుతూలనడారు. భారతదేశంమెరికా సామ్రాజ్యవాదపు కీలుబొమ్మలు కూడా నిందించారు.

దానితో ఆ సంఘం అధ్యక్షుడైన అల్జీరియా ప్రతినిధి చర్చను. ఆపివేసి, రేపటికి వాయిదా వేసి, ముగ్గు ప్రకటించారు.

ఈ తీర్మాన రచనాసంఘం ఎన్నిక సందర్భంలో టాంగనికా ప్రతినిధి చైనావారు జాతి విభేదం చూపిస్తున్నారనీ, ఆఫ్రికన్లను నమ్మటం లేదనీ విమర్శించారు.

రాజకీయసంఘం ఈ తీర్మాన రచనా సంఘానికి అరబ్బు రిపబ్లిక్కు, టాంగనికా, అల్జీరియా ప్రతినిధులను ఎన్నుకొన్నది. చైనాప్రతినిధి అందుకు అసమ్మతి తెలుపుతూ ఇండోనేషియా శ్రీ లంక ప్రతినిధులకు కూడా అందులో తావు వుండాలన్నారు. ఆ విషయమై ఓటింగుకోగా చైనావారి కోరిక వీగిపోయింది.

ఆస్ట్రేలియా చైనాప్రతినిధి అలియాసు వెండిన వాలోకరైనా ఆ సంఘంలో వుండేటట్లు చూడాలన్నారు. దానిమీదటనే టాంగనికా ప్రతినిధి చైనావారు జాతిభేదం చూపుతున్నారని అనేసరికి సభ్యులంతా గొల్లున నవ్వారు.

కార్యవర్గ సమావేశంలో నిన్న పాకిస్తాన్ ప్రతినిధి మిరాజ్ ఖలీద్, శ్రీలంక ప్రతినిధి శ్రీమతి చెజాగుణవర్ధనే భారతదేశంపై లేనిపోని అభాండాలువేస్తూ ప్రసంగించారు.

భారతదేశంలో ముస్లిములను మాకు ఉమ్మడిగా చంపివేస్తున్నారని శ్రీ ఖలీద్, అండ రూన్స్‌లో ఎమెరికా స్థానరాలను పెట్టుకోవటానికి భారతదేశం అనుమతించిందని శ్రీమతి చెజాగుణవర్ధనే తీరు తు - 1. దానికి తిరుగులేదు. ఎవరెన్ని ఉద్యాలు ప్రచారం చేసినా ఆ విధానం మారదు.

ఒక స్నేహం దేశంమీద ఇలాంటి అభాండాలువేయటం శ్రీమతి శిరిమావో రాజకీయ పంతురాలి ఏలుబడిలోవున్న శ్రీలంక దేశానికు ఎంతమాత్రం ఉచితంగా లేదు. అని శ్రీమతి అరుణ ఒక ప్రకటనచేశారు.

ఈ సమావేశంలో మిగిలిన దేశాలవారు అధికారప్రతినిధులు పాల్గొంటూ వచ్చినా, భారతదేశంతరఫున శ్రీమతి అరుణ (ఎం) తులు ఆధికార ప్రతినిధులుగా పాల్గొంటున్నారు.

శ్రీమతి లేజావృత్తాంతం

శ్రీ లంకతరఫున శ్రీమతి లేజా గుణవర్ధనను ప్రతినిధిగా నియమించినప్పుడు ప్రతికూల పక్షం సభ్యుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే శ్రీ లంకపార్లమెంటులో నిప్రంగా విమర్శించారు.

శ్రీమతి లేజా చైనా డబ్బు తింటుందనీ, ఆమె ఇంటిలోంచి చైనావాళ్ళనీ ఆమె పిల్లలు ఇద్దరు పెకింగ్‌లో చైనాప్రభుత్వం ఇచ్చిన విద్యార్థి వేతనాలతో చదువుకుంటున్నారనీ మోసీలోకూడా ఆమె చైనా కిషపరిగా వ్యవహరించిందనీ శ్రీ జయవర్ధనే అనివున్నారు.

నిన్నటి కార్యవర్గ సమావేశంలో ఆధ్యాయుధ నిర్మూలన సంబంధించిన రెండు అంశాలపై ఓటింగులో చైనా పరాజయంపొందింది.

తమను బలపరచేవారు ఆఫ్రోఆసియావారేనని తేలినప్పుడు చైనా ప్రతినిధి, కార్యవర్గ నిర్ణయాలు ఏకగ్రీవంగా జరగాలన్న కట్టుబాటును తమ ప్రయోజనానికి వాడుకోవాలని ప్రయత్నించారు. కాని అధ్యక్షుడు శ్రీ లైశ్శాంకిడెవ్ మెజారిటీనిర్ణయం మంచి ప్రజాస్వామ్య సిద్ధాంతమేనని తెలియజేశారు.

చైనా ప్రతినిధి మొండిగావాదించ మొదలు పెట్టగా శ్రీ లైశ్శాంకిడెవ్ అధ్యక్షస్థానం నుంచి లేచిపోతామని రెండుసార్లు బెదిరించవలసివచ్చింది. రెండవసారి ఆయన ఆమాట అన్నమీదట చైనాప్రతినిధి తమ కోరికను విరమించుకున్నారు.

మొత్తంమీద ఈ సమావేశంలో చైనా 'ఏకాకి' అవుతున్నట్లు స్పష్టమవుతోందని పరిశీలకులు భావిస్తున్నారు.

తూర్పు సరిహద్దుల్లో పాక్ సైన్యాలు

రాజ్యసభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: భారత్, పాకిస్తాన్‌లకు సరిహద్దు విషయంలో ఏయే ప్రాంతాలలో తగాదావున్నదో, ఆ ప్రాంతాలలో మాత్రమే పాకిస్తాన్ తన సైన్యాలను కేంద్రీకరించిందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో శ్రీ గురుపాదస్వామి ప్రశ్నకు సమాధానం ఇస్తూ విశదచేశారు.

శ్రీ గురుపాదస్వామి తనలో ప్రశ్నలో ఈ సైన్యాల కేంద్రీకరణాన్ని, చైనా-పాక్ తంత్రంతో ముడిపెట్టగా, ఆ తంత్రానికీ, ఈ సేనల సమీకరణానికీవున్న సంబంధాన్నిగాని, అందుకు కారణాలనుగాని తాము చెప్పలేమ అని గూడా శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో తెలియజేశారు.

భారతదేశం తూర్పు సరిహద్దులలో పాక్ సైన్యాల సంకలనం లభిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, ముఖ్యంగా త్రిపుర, అస్సాం సరిహద్దులలో ఈ సంచలనం అత్యధికంగా ఉన్నదని శ్రీ మహావీర్‌దాస్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఉపవిదేశాంగమంత్రి శ్రీ దినేశ్ సింగ్ తెలియజేశారు.

ఈ సరిహద్దులలో అతిక్రమణలు మనుష్యులను లపరించడములు—మొదలైన సంఘటనలుగూడా జరుగుతున్నాయని, మొత్తంమీద ఆ ప్రాంతాలలో మనసిస్తే పనులు గూడా విస్ఫోటములు, కట్టుదిట్టము చేయబడినాయని గూడా శ్రీ దినేశ్‌సింగ్ తెలియజేస్తారు.

ఈ వ్యవహారాలను గురించి. ఇది ముదిరిపోకుండా అరికట్టవలసిన అవసరాన్ని గురించి తూర్పుపాకిస్తాన్‌ను హెచ్చరించడం జరిగిందనిగూడా ఆయన అన్నారు.

సరిహద్దులను గురించి పాకిస్తాన్ భారతదేశాలమధ్య చాలకాలంగా ఈ తగాదా వున్నదని, సరిహద్దుల్లో స్నేహభావాలు పాతడం మొదలైన పనులు జరిగినప్పుడే ఇది కొంతవరకు సరిష్కారం కాగలదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ ఏర్పాటు కొంతవరకు కొనసాగింది. అది కొనసాగిన ప్రాంతాలలోనే ఈ తగాదాస్తున్నది. అందువల్ల ఈ కార్యక్రమాన్ని కొనసాగించవలసిన అవసరాన్నిగూర్చి వారిని హెచ్చరించివున్నాము" అన్నారు.

"రాడ్‌క్లిఫ్ అవార్డు రెండురకాల వివరణలు ఇచ్చింది. ఒకవివరణ భారతదేశానికి అనుకూలంగానూ, మరొకవివరణ పాకిస్తాన్‌కు అనుకూలంగాను ఉన్నాయి. అందువల్ల ఈ అవార్డుకు అస్పష్టం విషయంలో చిక్కు వచ్చింది. సరిహద్దులను స్పష్టంగా గుర్తుపెట్టుకోవాలని నిర్ణయమైనప్పుడు దానిని గురించి మనం తగాదాపడటం విడ్డూరంగనూ అర్థంలేనిదిగనూ ఉంటుంది. సరిహద్దులు గుర్తించబడినప్పుడు పేరేమీ ఉండదు. ఏదైనా దురాక్రమణ జరిగితే అది దురాక్రమణ అని స్పష్టంగా తెలుస్తుంది. సందేహం ఉండదు. త్వరగా సరిహద్దులు గుర్తించే పనికి ఏవో అటంకాలు కలుగుతున్నాయి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రస్తుతం పాకిస్తాన్ సైన్యాల కేంద్రీకరణకు చైనాకు సంబంధం ఉందనుకోను. "కాబోలే ప్రస్తుత వాతావరణానికి అనుకూలంగా ఉన్నట్లుంది" అన్నారు. విస్తృతంగా పాకిస్తానీ గూఢచారులు చొచ్చుకువస్తున్నందున, తీవ్రమైన పరిస్థితి ఏర్పడినట్లు కాదు అని శ్రీ ప్యారీలాల్ కురీల్ అడగ్గా," "ఎలా దొంగదొడుగా ప్రవేశించడాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రధానమంత్రి చెప్పారు. మామూలు ప్రజలు సరిహద్దుదాటి ఎటూ ఇటూ వెడుతున్నారు. స్త్రీలు లేకుండా. ఒక్కొక్కప్పుడు అక్రమంగా సరిహద్దుదాటి వచ్చేవారిపై కాల్పులు జరుగుతున్నాయి" అని ప్రధానమంత్రి సమాధానమిచ్చారు.

గ్రామీణ విద్యుత్ పథకం అమలు

విద్యుచ్ఛక్తిమండలిచే రు 3½ కోట్లు అప్పు

హైదరాబాద్, సెప్టెంబరు 11 : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలి ప్రజలనుండి రు. 3 కోట్లు అప్పు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వము రు. 2 కోట్లు ఇస్తుంది.

ఈ అప్పు మొత్తమును గ్రామీణ విద్యు పథకమును చురుకుగా కొనసాగించడానికి వినియోగిస్తారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభములో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఉన్న పట్టణాలు, పల్లెలు 205 ఉండేవి. అది ప్రణాళికాంతమునకు 685 అయ్యాయి. రెండవ ప్రణాళికా కాలంలో అదనముగా 2553 పట్టణాలకు, పల్లెలకు విద్యుత్ సరఫరా అయి మొత్తము 3238 అయింది. తృతీయ ప్రణాళికాంతమునకు అదనముగా 1468 గ్రామాలు విద్యుత్ సరఫరా గావచ్చని ఇక్కడ అభ్యమైన సమాచారము బట్టి తెలుస్తోంది.

మొదటి రెండు ప్రణాళికలలో రాష్ట్ర ప్రభుత్వము రు. 66.58 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

అల్లూరికి స్మృతి చిహ్నం

శ్రీ వల్లూరి బసవరాజు సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు స్మృతి చిహ్నంగా జంట నగరాలు వంటి పెద్ద పట్టణాలలో యువజనుల సౌకర్యార్థమైన వసతి గృహాలు నెలకొల్పే యత్నము చేయాలని శ్రీ వల్లూరి బసవరాజు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు ఒక జాబు వ్రాశారని తెలుస్తోంది.

యువజనులకు తగు వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని అల్లూరి పేరిట ఒక ధర్మసంస్థ ఏర్పరచి దానితో యువజనులకు చక్కని శిక్షణ, వసతి, భోజన నివాసాలు కల వసతి గృహాలు నిర్మించాలని శ్రీ బసవరాజు శ్రీ బ్రహ్మయ్యకు వ్రాశారు. అల్లూరి మృతికి ప్రదేశ్ కాంగ్రెసు జరిపిన సంతాప సభలో అల్లూరి స్మృతి చిహ్నాలు నెలకొల్పాలని శ్రీ బసవరాజు సూచించి ఉన్నారు.

అల్లూరి హిందీ భాషకు హెచ్చు ప్రోత్సాహము ఇచ్చినవ

సింధు వివాదాల సంఘం:

భారత్ నీటిసమైపట్లు పాకిస్తాన్ సంతృప్తి

చర్చలు స్నేహపూర్వకంగా జరిగినట్లు వెల్లడి

రావల్పిండి, సెప్టెంబరు 12: సింధునదీ జలాల ఒడంబడికక్రింద భారతదేశం చేపట్టిన నీటినిల్వలు పనుల సంబంధించి జరిగినదని సింధునదీ వివాదాలకు సంబంధించిన శాశ్వత సంఘంలో పాకిస్తాన్ ప్రతినిధి నాయకుడు శ్రీ ఎన్. ఎ. హమీద్ తెలియజేశారు.

సెప్టెంబర్ 5న ప్రారంభమైన ఈ సంఘ సమావేశం నిన్న యిక్కడ వరుసమాప్తమైన సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ హమీద్ ఇంకా విషయం వెల్లడించారు.

ఈ సంఘ సమావేశం ఎలాగూ నవంబర్ నెలలో న్యూఢిల్లీలో జరుగుతుందని అయన చెప్పారు. ఇలాగ ఈ సంఘం సభ్యులు పాకిస్తాన్, భారతదేశాల్లోని సింధునదీ పరీవాహక ప్రాంతాల తనిఖీకి మూడుసార్లు పర్యటిస్తారన్నారు.

శ్రీ జాన్. సి. కాల్రా నాయకత్వంలోని భారత ప్రతినిధివర్గం నిన్న ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

ఉభయ ప్రతినిధివర్గాల చర్చలు, స్నేహపూర్వక వాతావరణంలో జరిగినట్లు పాకిస్తాన్ అధికారప్రకటన ఒకటి వెల్లడించింది.

కాశ్మీర్ పై పాక్ వైఖరి

త్వరలో వెళ్లడి-భూటో

రావల్పిండి, సెప్టెంబరు 12. కాశ్మీర్ సమస్యపై తమదేశం ఏలాంటి ప్రతిపాదన చేసేదీ త్వరలో తెలుస్తుందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భూటో వెల్లడించారు.

సమీప సర్వ ప్రతినిధి సమావేశంలో పాల్గొంటున్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించే దుకు కరాచీమీదుగా న్యూయార్కుకు వెళ్లబోయే ముందు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ భూటో పై విధంగా తెలియజేశారు.

"అస్సాం, త్రిపురలనుంచి భారత ముస్లిం బహిష్కరణ" సమస్యను ప్రస్తావిస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా దానివల్ల ప్రయోజనం ఉంటుందని తోచనది అయన చెప్పారు. తన ప్రభుత్వం, ఈ సమస్యను భారతదేశంతో చర్చిస్తుం దన్నారు.

సర్వ ప్రతినిధి సభలో ఆఫ్రోఏషియా రాజ్యాల 'పరియయిన' వారాలన్నిటినీ పాకిస్తాన్ బలపరుస్తుందనీ, సమీపంలో చైనా ప్రవేశంపై వాస్తవిక వైఖరిని ప్రదర్శిస్తుందనీ గూడా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి తెలిపారు.

పాకిస్తాన్‌లో పత్రికలు వెలువడని స్థితి

ప్రభుత్వ ఆంక్షలకు నిరసన ప్రదర్శనలు

కరాచీ, సెప్టెంబరు 10: పత్రికలపై కొత్తగా విధించిన ఆంక్షలను ఒక వెయ్యిరోజుల పాటు రద్దు చేయవలసిందిగా తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్లకు సిఫార్సుచేయ దానికి అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అంగీకరించినట్లు నేటిరాత్రి ఇక్కడ అధికారిత్వ ప్రకటన వెలువడింది.

పాకిస్తాన్ ఏర్పడిన అనంతరం నేడుమొట్టమొదటి సారిగా ఉదయం వార్తాపత్రికలు వెలువడలేదు.

పత్రికలపై ప్రభుత్వం కొత్తగా విధించిన ఆంక్షలకు నిరసనగా పత్రికా రచయితలు, పత్రికా సంస్థలకు చెందిన ఇతర కార్మికులు నిన్న సమ్మెచేసినందువల్ల ఈ వేళ ఈపరిస్థితి ఏర్పడింది.

పత్రికలపై విధించబడిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ, సభలు, ఊరేగింపులు ప్రదర్శనలు జరిపి పత్రికారచయితలు ప్రదర్శించిన ఐకమత్యం పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది.

పత్రికా స్వాతంత్ర్యంకోసం పత్రికా రచయితలు సాగించిన పోరాటాన్ని పలువురు ప్రముఖవార్తాపత్రికల సంపాదకులు, ప్రచురణకర్తలు బలపరిచారు.

తాము అనుసరించదగు సంబంధనావళి రూపొందించుకుని రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించవలసి నిర్ణయిస్తామని సూచించారు. బొకారోకు రవాణా సదుపాయాలు గురించి శ్రద్ధవహిస్తున్నామని తెలిపారు.

లావోస్ ప్రధాని శ్రీ సువన్నఫౌమా పాలస్‌కు వెడుతూ ఈనెల 10వ తేదీన ఢిల్లీ విమానాశ్రయంలో కొంతసేపు ఆగినప్పుడు విదేశాంగ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ (షేర్వానీతోవున్నవారు) అయనకు స్వాగతం చెప్పారు.

బొకారోకు సహాయం

విదేశాలతో చర్చలు జరగడంలేదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకు సహాయంరాబట్టే అవకాశాలు గురించి ఇతరదేశాలతో ప్రస్తుతం ప్రభుత్వం చర్చించడంలేదని ఉక్కు—భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో తెలియజేశారు. అయితే మన దేశంలోనే తీసుకోవలసివున్న ప్రాథమిక చర్యలకు సంబంధించినంతవరకు తగు చర్యలను తీసుకుంటూనే వున్నామని తెలిపారు.

బొకారో పథకంపై వచ్చిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం "భారీ ఇంజనీరింగుసంస్థ" లదితర ఇంజనీరింగు సంస్థల ప్రతినిధుల సమావేశం ఒకటి ప్రభుత్వం ఏర్పాటుచేయనుమని, బొకారో ఉక్కుకర్మాగారానికి అవసరమయిన దేశవాళీ సామగ్రి తయారీ అవకాశాలు పరిశీలించడం ఈ సమావేశ లక్ష్యం కాగలదని చెప్పారు.

శ్రీ పి. కె. కుమారన్ ప్రశ్నకు జవాబిస్తూ సామగ్రిలో 80 శాతం దేశంలోనే తయారు చేయగల్గునని భారతీయ సంస్థాదారులు తమ నివేదికలో సూచించారన్న వార్త నిజంకాదన్నారు. 40 లక్షల టన్నుల యంత్రాగార నిర్మాణ ప్రాథమికపై ప్రభుత్వం వ్యవహరిస్తోందని, భారతీయ సంస్థాదారుల నివేదిక ప్రకారం విదేశీ సామగ్రి విలువ రు 227.5 కోట్లు వుంటుందని చెప్పారు. శ్రీ వీరేన్ ఘోష్‌కు జవాబిస్తూ విదేశాలనుంచి ఏ ఏ సామగ్రి కావాలో చెప్పక, టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. ఋణసహాయం సౌకర్యాలు పగిరా చూసుకున్న పిమ్మట ఏ దేశాలనుంచి సామగ్రి తేవాలో నిర్ణయిస్తామని సూచించారు. బొకారోకు రవాణా సదుపాయాలు గురించి శ్రద్ధవహిస్తున్నామని తెలిపారు.

చమురు విధానం: మాలవియా ప్రకటన

బద్ధులను చేయదని నెహ్రూ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: భారత ప్రభుత్వ చమురు విధానం యథాతథంగా కొనసాగగలదని రక్షాకు హోమీ నివ్వదలచినట్లు మాజీకేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవీయా డెహ్రాడూన్‌లో చేసిన ప్రకటనపట్ల ప్రతిపక్ష సభ్యులు నేడు రాజ్యసభ ప్రశ్నల సమయంలో తమ అభ్యంతర తెలిపారు.

తమ రాజీనామాను ఆమోదించాక ఆ మాజీ మంత్రి అట్టి ప్రకటన చేయడం సముచితమా? అని శ్రీ ఎ. బి. వాజపేయీ ప్రశ్నించారు. ప్రధాని శ్రీనెహ్రూ ఇందులో పింత అసాధారణ విషయం ఏమీ లేదన్నారు. పదజాలం పర్యవేక్షించదగినదిగా వుండకపోవచ్చున్నారు. అయినా అయన చెప్పినది ఎవరినీ బద్ధులను చేయదని చెప్పారు.

అంతకుముందు శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి లక్ష్మీమీనన్ భారత ప్రభుత్వం తన చమురు విధానాన్ని స్వయంగానే నిర్ణయిస్తుందని రష్యాతో గాని ఏ ఇతర ప్రభుత్వంతో గాని సంప్రతించదని తెలియజేశారు. పారిశ్రామిక విధాన తీర్మానానికనుగుణంగా ఇరిరూపొందించ బడుతుందని చెప్పారు, మాలవీయా చెప్పిందల్లా రష్యానుంచి బోలెడు సహాయం అందుతోందని, అది కొనసాగుతుందని, మాత్రమే నన్నారు.

ఆ సంగతి అయనెలా చెప్పగలరు? మార్చే హక్కు పార్లమెంటుకు లేదా? అని శ్రీ మణి ప్రశ్నించారు. శ్రీ నెహ్రూ ఇందులో అంత ఉద్రేక పడవలసిన అవసరం ఏమీలేదన్నారు. మాలవియా గాని మరెవరయినా గాని తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చునని సూచించారు. ప్రభుత్వంలో ఉన్నా లేకపోయినా సభ్యులు ప్రభుత్వ విధానాల గురించిన ప్రస్తావన తేవచ్చునన్నారు.

పత్రికలలో ఇతర సిబ్బంది వేతనాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: పత్రికా సంస్థలలో రచయితలుకాక తదితర సిబ్బందికీ, ఇతర ముద్రణాలయాలలో పనిచేసేవారికీ వేతన నిర్ణయ సంఘాన్ని నియమించేవిషయం ప్రభుత్వం ఆలోచిస్తుందని కార్మికఉపమంత్రి సి. ఆర్. పట్టాభిరామన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

కార్మిక సహాయమంత్రి జై సుఖ్‌లాల్ హాతీ, ముద్రణాలయాలలో పనిచేసేవారుకూడా వేతన నిర్ణయసంఘం కోరారనీ, పత్రికా రచయితలకు సంబంధించినంతవరకూ వారికి ఒక చట్టం వున్నదనీ, వారి వేతననిర్ణయసంఘం ఆ చట్టపు నిబంధనలను అనుసరించి ఉండవలెననీ అన్నారు.

"అర్థవంతమైన సూచనలు" ఇవ్వడానికి పాలిస్తానీ పత్రికా సంపాదకులకు ఇప్పుడు అవకాశం లభిస్తుందని అధికార ప్రకటన వివరించింది.

ఎనిమిదిరోజులుగా అమలులోఉన్న ఆంక్షల పట్ల నిరసన తెల్పేందుకు పత్రికా సంపాదకుల ప్రతినిధివర్గం శ్రీ ఆయూబ్‌ఖాన్‌ను కలుసుకున్న దరిమిలా ఈ ప్రకటన వెలువడింది.

దక్షిణ వీత్నాంకు తటస్థ ప్రతిపత్తి

సాధ్యంకాదని కంబోడియా రాజ్యాధిపతి అభిప్రాయం

నాంపెన్, సెప్టెంబర్ 10: దక్షిణ వీత్నాంలో ¾ వంతుల ప్రాంతం దాదాపు కమ్యూనిస్టుల ఆధిపత్యంక్రింద వున్నదనీ, కనుక ఆదేశానికి తటస్థ ప్రతిపత్తి కలిగించటం ఇక సాధ్యంకాదనీ కంబోడియా రాజ్యాధిపతి నరోదం సిహనౌక్ అభిప్రాయపడ్డారు.

'వేషనరిస్ట్' అనే పత్రికలో వీత్నాంపై ఒకవ్యాసం వ్రాస్తూ శ్రీ సిహనౌక్ తుదకు ఆదేశం కమ్యూనిజంనుంచి తప్పించుకోవటం దుస్తరమనే అభిప్రాయం వెల్లడించారు.

మలేషియా ఒప్పందం:

సింగపూర్, మలయాలమధ్య విభేదాల పరిష్కారం

ఉత్తరబోర్నియో, సారవాక్‌ల సుముఖత

సింగపూర్, సెప్టెంబర్ 12: మలేషియా ఒప్పందంవిషయంలో ఏర్పడివున్న కొన్నివిభేదాలపై సింగపూర్, మలయాలమధ్య సమాధానం పొసగినట్లు సింగపూర్ ప్రధాని శ్రీ లీ నిన్న రేడియోలో ప్రకటించారు. అన్ని విషయాలు సంతృప్తికరంగా పరిష్కారమైనవన్నారు.

మలేషియాలో చేరడానికి ఉత్తరబోర్నియో, సారవాక్‌లలోని ప్రజలలో అంత్యధికులు అభిలషిస్తున్నట్లు వ్యక్తమైనదని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి యూథాంట్ పయనించిన ప్రత్యేకసంఘం తన నివేదికలో పేర్కొన్నట్లు న్యూయార్క్‌నుంచి వార్త అందింది. శుక్రవారం నాడు ఈ నివేదిక ప్రకటించబడుతుంది.

సోమవారంనాడు మలేషియా అవతరించనున్నది.

గ్రామీణ స్వచ్ఛంద సేవా పథకం

అమలులో లోపాలు: ప్రత్యేకసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11: రక్షణ శ్రామికబ్యాంకు సాధనసంపత్తి విషయంలో ఆశించినంత అభివృద్ధి గోచరించలేదని గ్రామీణ స్వచ్ఛంద సేవాపథకం గురించి జరిపిన పరిశీలనలో వెల్లడి అయింది.

బ్యాంకు సాధనసంపత్తి రు 6.6 కోట్లు అయిఉండగా వినియోగించుకున్న సొమ్ము రు 8 లక్షలు మాత్రమే.

ఈ విషయంలో అభివృద్ధిని సాధించటానికి దేశవ్యాప్తంగా వాడుకచేసే ఒక విధానాన్ని రూపొందించి,అగులలోపెట్టటానికేంద్రవ్యవసాయమంత్రి డా॥ రాం సుభగ్‌సింగ్ అధ్యక్షునిగా ఒక సంఘం నెలకొల్పబడింది. ప్రభుత్వానికి సంఘం నివేదికనింకా సమర్పించలేదు.

వ్యవసాయరంగంలో అభివృద్ధిని సరోధిస్తున్న పరిపాలనాంశాలు, నిధులు ముఖ్యంగా బ్లాకు, జిల్లాస్థాయిల్లో తగినంత సామరస్యం లేకపోవటం ముఖ్యమైన విషయాలపై డా॥ సింగ్ అధ్యక్షులుగా ఉన్న మరొకసంఘం కూడా నివేదికను సమర్పించ వలసియున్నది.

గ్రామీణ స్వచ్ఛంద సేవాపథకం నిర్వహణలో పంచాయితీలు ప్రముఖపాత్రను వహించాలి. గ్రామీణ స్వచ్ఛందసేవ. రక్షణ శ్రామిక బ్యాంకు నిర్వహించే కార్యక్రమాలకు రాష్ట్రయంత్రాంగాలు సాయపడాలని, గ్రామీణ స్వచ్ఛందసేవలో చేరటానికి ఏటా కనీసం 12 రోజుల శ్రమదానం చేయాలనే షరతు ఉండాలని కోరుతున్నారు. ఇవి జరగేట్లుగా చర్యలు తీసుకుంటున్నారు.

బ్యాంకుల జాతీయం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది

సామర్థ్యం, ఉత్సాహం నశిస్తాయి; బ్యాంకులసంఘం హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబర్ 11: జాతీయ ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి దోహదమిచ్చే బదులు దానిని కుంటుపరచడానికి బ్యాంకింగ్ పరిశ్రమ జాతీయం దారితీస్తుందని భారతీయ బ్యాంకులసంఘం ఒక కరపత్రంలో హెచ్చరించింది. అలాంటిభావం కేవలం కృత్రిమ వాదం ప్రాతిపదికగా కలిగిన భ్రమ మాత్రమేనని స్పష్టంచేసింది.

దారిద్ర్య నిర్మూలన లక్ష్యాన్ని సాధించడానికి, ప్రజలకు చక్కని జీవన ప్రమాణాన్ని సమకూర్చడానికి, ఈ జాతీయం అనేది ఒక అవరోధంగా పరిణమించగలదని సూచించింది. బ్యాంకింగ్‌పై ప్రభుత్వ గుత్తాధికారం వాంఛనీయమా? అన్న శీర్షికక్రింద ఇంకా ఇలా పేర్కొనబడింది:

"జాయింటుస్టాక్ బ్యాంకులు ప్రభుత్వం, రిజర్వుబ్యాంక్, సలహాలకు అనుగుణంగాను, వారి పర్యవేక్షణకు లోబడి పనిచేస్తున్నవి. అలాంటికీ బోలెడు అధికారాలున్నవి. కనుక ప్రభుత్వం స్వాధీనంచేసుకుని సాధించేదేమిటి? పైగా ప్రభుత్వ బ్యాంకులకు — షెడ్యూల్డు బ్యాంకులకుమధ్య ప్రస్తుతం సాగుతున్న ఆరోగ్యకరమయిన పోటీని, బ్యాంకులు మధ్య సాగే గౌరవప్రదమయిన పోటీ కూడా నిర్మూలిస్తుంది. తద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని చూపే చొరవను, ఉత్సాహాన్ని నాశనం చేస్తుంది. ప్రజలకు సేవలు దెబ్బతింటాయి."



దిట్టమైన కేసింగ్

ఎక్కువ రీట్రెడ్‌లకు అవకాశం వున్నందున, అది ఎక్కువ లాభాలను చేకూర్చగలదు

ఈ రోజులలో మోటారు శకటాలను నడపడానికయ్యే ఖర్చు చాలా ఎక్కువ. (అందులోనూ మితిలేని పన్నులు!) అందుచేత ప్రతివారూ సాధ్యమైనంత పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. టైరులు అమూల్యమైనవి. సరియైన టైరును ఎన్నుకొనదమంటే అవి ఎక్కువ కాలం తిరగగలవు కనుక లాభాలను అధికంగా ఆర్జించడమన్నమాట. ఉదాహరణకు ఒక టైరు ఎన్నిసార్లు ఎక్కువగా రీట్రెడ్ చేయడానికి వీలుంటే, అది అంత మంచిదన్నమాట.

డన్‌లప్ టైరుల కేసింగ్ ఈ దృష్టిలో, అంటే ఎక్కువసార్లు రీట్రెడ్ చెయడానికి వీలుగా వుండేటట్లు తయారుచేయబడుతుంది. గతుకులు, గుంటలు కలిగివున్న కచ్చా రోడ్ల దెబ్బలకు ఆగడమేగాక ఎక్కువ దూరం ఎక్కువ బరువును మోసినా, ఈ టైర్లు చెడిపోవు. టైరులు ఒక్కంటికి అయ్యే ఖర్చును వేరీజు వేసిచూస్తే డన్‌లప్ టైరులు వాడితే ఖర్చు తగ్గుతుందన్న ఒక కారణం తెలుస్తుంది.

డన్‌లప్ ట్రక్కు మరియు బస్సు టైరులు

ప్రతి మైలుకు తక్కువ ఖర్చు

DGC-19A TE

జెమ్ సోదరుడు నూకు పదచ్యుతి: అమెరికా పట్టుదల

ఆఫ్రేషియా వైఖరికి అమెరికా సుముఖత

వాషింగ్టన్, సెప్టెంబర్ 12: దక్షిణవియత్‌నామ్‌లోని ఏడున్నర వదవినుంచిఅయినా గోడిన్ నూను (జెమ్ సోదరుడు) తొలగించి వేయవలసిందని దక్షిణ వియత్‌నామ్ అధ్యక్షుడు గోడిన్‌జెమ్‌కు అమెరికా గట్టిగా సలహా యిచ్చినట్లు అమెరికన్ అధికారులు గత రాత్రి తెలియజేశారు.

ఈ అభిప్రాయాలను, దక్షిణ వియత్‌నామ్‌కు సహాయాన్ని తగ్గించివేయాలనే కాంగ్రెస్ అభిప్రాయాన్ని సైగాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ హెన్రీక్ ఇటబ్‌లాడ్జ్ శ్రీ జమ్‌కు విశదపరిచినట్లుకూడా అధికారులు అన్నారు.

నూను బర్తరఫ్ చెయ్యాలని అమెరికా ప్రభుత్వం పట్టుబట్టడంలేదని, అయన అధికారాలు చాలావరకు తగ్గించివేయాలని చెబుతున్నదని తెలుస్తున్నది.

పోప్ వైఖరి

వాటికన్ సిటీ, సెప్టెంబర్ 12: దక్షిణవియత్‌నామ్ ప్రధాని గోడిన్‌జెమ్ సోదరుడు ఆర్చిబిషప్ గొజెన్, ఝుక్ మొన్న నిక్కడ పోప్‌ను కలుసుకొనవలసి వున్నది. కాని అది సంభవించనందున అయన విమానంలో న్యూయార్క్‌కు వెళ్ళిపోయారు.

దక్షిణవియత్‌నామ్‌లో బౌద్ధుల పరిస్థితిపై ఆర్చిబిషప్‌చేసిన వివాదగ్రస్త ప్రకటనల పరిణామమే అది అని అంటున్నారు.

ఆఫ్రేషియా వైఖరి: అమెరికా సుముఖత

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబరు 12: దక్షిణవియత్‌నామ్‌లో మానవ స్వత్వాల అతిక్రమణను ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభలో ఆసియా, ఆఫ్రికా రాజ్యవర్గం చర్చకు తేవడాన్ని అమెరికా ఎంతమాత్రంవ్యతిరేకించడంలేదని అమెరికా ప్రతినిధివర్గానికి చెందిన ఒకరు నిన్నటికిక్కడ తెలియజేశారు.

దక్షిణవియత్‌నామ్ సమస్యకు చర్చనియాం శాలలో ప్రముఖస్థానం సంపాదించేందుకు తాము ప్రయత్నించనున్నామని 14 ఆసియా, ఆఫ్రికారాజ్యాలు ప్రకటించినవి.

కెనెడీ వైఖరి,

బెల్గ్రేడ్, సెప్టెంబర్ 12: దక్షిణ వియత్‌నామ్ పార్లమెంటు సభ్యురాలు, అధ్యక్షుడు గోడిన్‌జెమ్ సోదరుని సతీమణి గోడిన్‌నూ నేడిక్కడ విలేకరులతో ముచ్చటిస్తూ అమెరికా అధ్యక్షుడు కెనెడీ ప్రకటనలను ప్రస్తావించి, అయన రాజీయత్నాలని, చాలామంది ఏమిచెబితే అదినిని వారిని మెప్పించడానికి యత్నిస్తారని అన్నారు.

శ్రీ కెనెడీకి వాస్తవవిషయాలు తెలియకపోతే వాటిని వివరించడం తమ ధర్మమన్నారు.

బెంగుళూరు పాల సప్లయ్ పథకం

బెంగుళూరు, సెప్టెంబర్ 12: బెంగుళూరు పాలసరఫరా పథకం అమలుకు రు 30 లక్షల విలువచేసే యంత్రాలు సహాయం చేయడానికి ఐక్యరాజ్యసమితి శిశుసంక్షేమప్రతినిధివారు ముందుకొచ్చారు.

పనే జనవరిలో ఈ పథకం (డైరీ ప్రాజెక్టు) అమలు ప్రారంభించబడుతుంది.

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు-17

SGI

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వలంటర్స్ డ్వడస్ షావాచర్రోడ్, బొంబాయి-1.

మద్రాసు-నాగపట్నం/స్ట్రైయిట్స్

t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేదీ 3-10-63 మద్రాసు నుండియు.

తేదీ 4-10-63 నాగపట్నం నుండియు

పై నౌక బయలుదేరును.

ఇతర వివరములకై ఏజంట్లను సంప్రదించండి.

ఏజెంట్లు:

కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

వండగశాల, నాగపట్నం.

ఫోన్ నెం: 72. తంతి: "SHIPINDIA"

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ అయిల్ ఉపయోగించండి

మీరు ఏ విధముగా తలదువ్వుకొన్నా, ఒత్తుగా మరియు ఎక్కువ అందముగా కేశముల పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ అయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము!

స్నానమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ అయిల్‌తో రోజూ తలకి మరియు కేశములకు క్రమము తప్పకుండా మర్దనము చేయడము అలవాటి కుటుంబములో నేడు పరిపాటి అయింది. ఈ కేశతైలపు వలన అత్త ఒత్తుగా, పొడుగ్గా పెరుగుటకు, కేశములు విగవిగలాడుటకు కోరమ చేకూర్చుటకు మామూలుగా మీ ఆనందమునకు అవధులు ఉండవు.

కాల్గేట్‌లో తయారయే మీ కేశముల సహజ సౌందర్యమును అందరూ మెచ్చుకొంటారు.

దాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ నచ్చుతుంది!

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ అయిల్

ECHO.8.4.TELG.

వారి భవిష్యత్తు ఆనందమయం చేయుటకు

దూరదృష్టితో వారికి చక్కని సదుపాయములు చేయండి...

హోమ్ సేవింగ్స్ అకౌంట్

నేడే

ది

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

లిమిటెడ్

నందు ప్రారంభించండి.

రిజిస్టర్డ్ ఆఫీసు: మహాత్మా గాంధీ రోడ్, బొంబాయి-1

ఎన్. కె. కరంజియా

మేనేజింగ్ డైరెక్టర్

PNB

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, a The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad42703.